జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 176 విశాఖపట్నం | శనివారం 12 మార్చి 2022 | 8 పేజీలు | వెల : 5.00

# జాతీయ పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీ..!

## ఇక అరవింద్ కేజ్రీవాల్‌కు రెండు అడుగుల దూరమే..!



పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం అరవింద్ కేజ్రీవాల్‌ను జాతీయ రాజకీయాల్లో పెద్ద నాయకుడిగా మార్చింది. పార్టీ స్థాపించిన 10 సంవత్సరాలలోపు రెండు రాష్ట్రాలను గెలుచుకున్న కాంగ్రెస్ తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ దేశంలో రెండవ పార్టీగా అవతరించింది. తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. భారతీయ జనతా పార్టీ కూడా చేయలేని ఈ ఘనత పంజాబ్ విజయంతో ఇప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీగా, అరవింద్ కేజ్రీవాల్ జాతీయ రాజకీయాల్లో రూపుదిద్దుకుంటోందని స్పష్టమైంది. అరవింద్ కేజ్రీవాల్ ఆశయాలు ఈ విజయంతో పెరుగుతాయి. అతనికి అతిపెద్ద పోటీ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో ఉంటుంది. 2014లో అరవింద్ కేజ్రీవాల్ గొప్ప ఆశయంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. జన్‌లోక్‌పాల్ బిల్లును ఆమోదించడంలో విఫలమవడంతో ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేసి, లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ 400 సీట్లకు పైగా పోటీ చేసేలా చేశారు. ఆప్ నాలుగు స్థానాలను గెలుచుకుంది. అన్నీ పంజాబ్‌లోనే. 2019 లోక్‌సభ ఎన్నికల్లో, కేజ్రీవాల్ మరింత ఆచరణాత్మకంగా వ్యవహరించారు. కొన్ని రాష్ట్రాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నారు. పంజాబ్‌లో ఆప్ ఒక్క సీటు మాత్రమే గెలుచుకుంది. ప్రస్తుత ఎన్నికల ఫలితాల్లో పంజాబ్‌లో ఆప్ ప్రభంజనం సృష్టించింది. పంజాబ్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ పార్టీ హోదా కోసం పోటీదారుగా మారాలంటే, ఈ ఏడాది చివర్లో లేదా వచ్చే ఏడాది ప్రారంభంలో జరగబోయే రెండు అసెంబ్లీ ఎన్నికల్లో మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంది. ఎన్నికల చిహ్నాలు (రిజర్వేషన్, కేటాయింపు) ఆర్డర్‌లోని నిబంధనలను ప్రస్తావిస్తూ, స్వయంచాలకంగా జాతీయ పార్టీగా మారడానికి, ఒక పార్టీ నాలుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీగా మారాలని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే ఢిల్లీ, పంజాబ్‌లలో ప్రాంతీయ పార్టీగా ఉంది. పంజాబ్ ఎన్నికల్లో అద్భుత ప్రదర్శన చేసి ఢిల్లీలో అధికారంలోకి రాబోతున్న ఆమె అక్కడ అధికారంలో ఉన్నారు. ఆర్డర్‌లోని నిబంధనలను ప్రస్తావిస్తూ, ఒక పార్టీకి ప్రాంతీయ పార్టీ హోదా రావాలంటే ఎనిమిది శాతం ఓట్లు అవసరమని మాజీ ఎన్నికల కమిషన్ అధికారి ఒకరు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక పార్టీకి ఆరు శాతం ఓట్లు, రెండు సీట్లు వస్తే ప్రాంతీయ పార్టీ హోదా వస్తుంది. ప్రాంతీయ పార్టీ హోదా పొందడానికి మరో ఎంపిక ఏమిటంటే, ఓట్ల శాతంతో సంబంధం లేకుండా అసెంబ్లీలో కనీసం మూడు సీట్లు పొందడం. లోక్‌సభ ఎన్నికల్లో పనితీరు పరంగా కూడా నిబంధనలు ఉన్నాయని, అయితే 2024లో (మిగతా 2లో..)

# రూ. 2,56,256 కోట్లతో..

## బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి బుగ్గన



అమరావతి: బడ్జెట్ సమావేశాల్లో భాగంగా.. ఏపీ వార్షిక బడ్జెట్ 2022-23ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టారు. తిరువళ్వార్ సూక్తులతో బడ్జెట్ ప్రసంగం మొదలుపెట్టిన మంత్రి బుగ్గన.. బడ్జెట్ వివరాలను సభకు వివరించారు. మధ్యమధ్యలో గురజాడ అప్పారావు, శ్రీశ్రీ కవితలను చదివి వినిపించారు. విపత్తును ఎదుర్కొన్నప్పుడే మన సామర్థ్యం తెలుస్తుందన్న మంత్రి బుగ్గన.. నీతి ఆయోగ్ విడుదల చేసిన పలు నివేదికల్లో ఏపీకి దక్కిన ఘనత గురించి వివరించారు. సంక్షేమ పథకాల సమర్థవంతంగా అమలు చేయడం.. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రెండింతలు కేటాయింపులు పెంచినట్లు తెలిపారు. కరోనాలాంటి మహమ్మారిని ఎదుర్కొంటూ.. వైఎస్ జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం సమర్థవంతంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించిందని మంత్రి బుగ్గన గుర్తు చేశారు.

ఇక 2022-23 వార్షిక బడ్జెట్ రూ. 2,56,256 కోట్లు గా పేర్కొన్న మంత్రి బుగ్గన.. రెవెన్యూ వ్యవయం రూ. 2, 08, 261 కోట్లు, మూలధన వ్యవయం రూ. 47, 996 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 17, 036 కోట్లు, ద్రవ్య లోటు రూ. 48, 724 కోట్లు, జీఎస్‌డీపీ రెవెన్యూ లోటు 1.27 శాతంగా బడ్జెట్‌లో పొందుపర్చారు.

మొత్తం బడ్జెట్ - రూ. 2,56,256 కోట్లు
రెవెన్యూ వ్యయం - రూ. 2,08,261 కోట్లు
మూలధన వ్యయం - రూ. 47,996 కోట్లు
రెవెన్యూ లోటు - రూ. 17,036 కోట్లు
ద్రవ్యలోటు - రూ. 48,724 కోట్లు
వైఎస్సార్ రైతు భరోసా రూ. 3,900 కోట్లు
వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం రూ. 18 వేల కోట్లు
ఎస్సీ సబ్ ప్లాన్ రూ. 18,518 కోట్లు
ఎస్టీ సబ్ ప్లాన్ రూ. 6,145 కోట్లు
బీసీ సబ్ ప్లాన్ రూ. 29,143 కోట్లు (మిగతా 2లో..)

## విశాఖలో ఇళ్ల స్థలాల కేటాయింపుపై..

# హైకోర్టు గ్రీన్‌సిగ్నల్



విశాఖపట్నం: విశాఖలో పేదల భూముల పంపిణీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పేదల ఇళ్ల స్థలాల కేటాయింపుపై దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. విశాఖలో ఒక లక్షా 80 వేల మందికి కోర్టు తీర్పు ఊరట నిచ్చింది. ఇల్లు లేని వర్గాలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం భూ సేకరణ చేపట్టింది. దీనిపై కొందరు పిటిషన్ దాఖలు చేయడంతో ఇళ్ల స్థలాలు పంపిణీ నిలిచింది. ఇప్పుడు ఆ పిటిషన్ కొట్టి వేయడంతో లబ్ధిదారులు సంతోష వ్యక్తం చేస్తున్నారు.

## కేజ్రీవాల్‌ను అభినందించిన మోదీ



న్యూఢిల్లీ: పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. పంజాబ్ సంక్షేమం కోసం కేంద్రం అన్నివిధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయన ఓ ట్వీట్‌లో ఆప్‌ను, అరవింద్ కేజ్రీవాల్‌ను అభినందించారు. పంజాబ్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించగలరని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. మోదీ ట్వీట్‌కు కేజ్రీవాల్ వెంటనే స్పందించారు. 'థాంక్యూ సార్' అంటూ ట్వీట్ చేశారు. 117 సీట్ల పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ 92 సీట్లు గెలుచుకుని అధికార కాంగ్రెస్‌ను మట్టికరిపించారు. బీజేపీ కేవలం 2 సీట్లకే పరిమితమైంది.

# త్వరలోనే మంత్రివర్గ విస్తరణ..

## ముఖ్యమంత్రి జగన్



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే కేబినేట్ విస్తరణ జరగబోతోంది. ఈ మేరకు తాజాగా సీఎం జగన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన కేబినేట్ సమావేశంలో.. త్వరలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సీఎం జగన్ మంత్రులకు తెలిపారు. మంత్రివర్గం నుంచి తప్పించిన వారు పార్టీకి పని చేయాలంటూ ఈ సందర్భంగా ఆయన వివరించారు. పదవుల నుంచి తప్పించిన వారికి జిల్లా ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించనున్నట్లు పేర్కొన్నారు. కొంతమంది మాత్రమే కేబినేట్‌లో ఉంటారని సీఎం జగన్ స్పష్టం చేశారు. జిల్లాకో మంత్రి ఉండేలా మంత్రివర్గ విస్తరణ ఉండబోతోందని సమాచారం. ఈ నేపథ్యంలో కేబినేట్ ఎవరెవరు ఉంటారు.? ఎవరికి ఉద్వాసన పలకబోతున్నారన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## జంగారెడ్డిగూడెంలో సారా మరణాలపై ప్రభుత్వం స్పందించాలి: చంద్రబాబు



అమరావతి: జంగారెడ్డిగూడెంలో సారా మరణాలపై ప్రభుత్వం స్పందించాలని టీడీపీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 15 మంది చనిపోయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. మరణాలతో భయాందోళనలో స్థానిక ప్రజలున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాలలో విద్యార్థుల అస్వస్థతకు కారకులపై చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యత లేని ఆహారంతో వల్లే విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని చంద్రబాబు చెప్పారు.



## 42 మంది విద్యార్థులకు అస్వస్థత

నంద్యాల: కర్నూలు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్న భోజనం తిన్న 42 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. నంద్యాల పట్టణం విశ్వనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనం మెనూలో పొంగలి, సాంబారు, కోడిగుడ్లను 91 మంది విద్యార్థులు తిన్నారు. కాసేపటికే విద్యార్థులు కడుపు నొప్పితో బాధపడుతూ వాంతులు చేసుకోవడం మొదలు పెట్టారు. దీంతో స్థానికులు 42 మంది విద్యార్థులను ఆసుపత్రికి తరలించారు. వైద్యులు విద్యార్థులకు చికిత్స అందించారు. ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పాఠశాలలోని (మిగతా 2లో..)



# వరాహ లక్ష్మీ నారసింహ స్వామి దేవస్థానం భూమిలోని ఆక్రమణలు తొలగించాలి

ప్రకాశం, ప్రజాపాలన ప్రతినిధి: అర్ధరాత్రి అంకమ్మ సివాలు అన్న చందంగా ఉంది జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల వ్యవహార శైలి. జిల్లాలోని పాత సింగరాయకొండ శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నారసింహ స్వామి దేవస్థానం పర్యవేక్షణలోని సర్వే నం 134 లోని 14.79 ఎకరాల భూమిలో కొంత భాగంలో గతంలో ప్రభుత్వం నివేశన స్థలాలు కేటాయించారు. ఇందులో షుమారు 120 మందికి పైగా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవించుచున్నారు. మిగిలిన కొంతలో రైతులు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు తమ అధీనంలో ఉన్న భూమిని దేవాదాయ ఆదాయం కొరకు కౌలుకు వేలం ద్వారా ఇచ్చేవారు. ఐటీవల కొంతకాలంగా స్థానిక మండల వైఎస్సార్సీపీ నాయకులు దాతల నుండి నిధులు వసూలు చేసి తిరుమల తిరుపతి దేవస్థానం



ఆధ్వర్యంలో లక్ష్మీ నారసింహ స్వామి దేవస్థానం దక్షిణం వైపు మెట్ల మార్గానికి తూర్పున దేవుడి బాట వైపు ప్రస్తుతం నిర్వహణలో ఉన్న గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద కళ్యాణ మంటపం నిర్మాణానికి చర్యలు చేపట్టారు. దాని కారణంగా గత దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో స్వామి వారిని సేవించుకుంటూ ఐదు పేద యానాది కుటుంబాలు జీవించుచున్నారు. తర తరాలుగా జీవించే వీరికి అక్కడి నేలలో విడదీయరాని అనుబంధం ఏర్పడింది. అయినా వైఎస్సార్సీపీ నాయకుల ఒత్తిడి కారణంగా అక్కడి నుండి తరలి వెళ్ళక తప్పలేదు. అయితే నాయకులు, అధికారులు వారిని ఊళ్లపాలెం రోడ్డులోని జగనన్న కాలనీలో నివేశన స్థలాలను ఏర్పాటు చేస్తామని అక్కడికి వెళ్లిపోవాలని చెప్పినా అక్కడికి వెళ్లేందుకు వీరు ససేమిరా అన్నారు. దానితో స్థానిక నాయకులు సర్వే నంబర్ 134 లోని నివాస ప్రాంతం పడమటి వైపున అయిదుగురికి స్థలం చూపించి ఇల్లు వేసుకునే అవకాశం కల్పించారు. అయితే వాస్తవానికి అక్కడ ఖాళీ చేసింది అయిదు కుటుంబాలు వారు కాగా వీరికి పోనీ మరో రెండు ప్లాట్లు వేసి దాన్ని అధిక మొత్తానికి అక్కడి వారి బంధువులకు చేతులు మారినట్లు విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తాయి. దానితో దేవాదాయ శాఖ ఉన్నత అధికారులు చర్యలు చేపట్టారు. దానితో వరాహ లక్ష్మీ నారసింహ స్వామి దేవస్థానం అధికారులు రెండు రోజులుగా తమ దృష్టి ఇక్కడ కేంద్రీకరించి ఆక్రమణని నిలుపుదల చేశారు. మరలా ఆక్రమణదారులు గుడిసెలు వేసేందుకు ఉపక్రమించడంతో తిరిగి ఉన్నత అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖ జిల్లా ఉన్నతాధికారి పాత సింగరాయకొండకి క్షేత్ర సందర్శనకు వస్తున్నట్లు స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వడంతో పాటు ఈ ప్రాంతంనకు దేవాదాయశాఖ సహాయ కమీషనర్ ఎట్టకేలకు వచ్చి సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. చివరి క్షణంలో సహాయ కమీషనర్ వచ్చిన సమాచారం తెలుసుకుని అప్పటి వరకు వేచివున్న జర్నలిస్టులు ఉన్న ఫలంగా ఆమెని సమీపించి సమాచారం అడగగా ఆమె చేయగలిగినది ఏమీ లేక జర్నలిస్టులు ఆమె దృష్టికి తెచ్చిన ప్రశ్నలకు సమాధానం చెప్తూ వివాదం తలెత్తిన ప్రదేశంలో ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఖాళీ స్థలంలోకి ఎవరినీ ప్రవేశించకుండా అవసరమైన చర్యలు పోలీసుల సహాయం తీసుకుని సమస్య పరిష్కరించాలని దేవాదాయ భూమి ఆక్రమణని తొలగించాలని దేవస్థానం కార్యిర్వహణాధికారిని ఆమె ఆదేశించారు. ఎటువంటి ఆక్రమణ జరగకుండా కార్యనిర్వహణ అధికారి స్వయంగా పర్యవేక్షించాలని ఆయన్ని సహాయ కమీషనర్ ఆదేశించారు.

## ఘనంగా రావులపాలెం వెంకటేశ్వర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### తిరుచ్చి వాహనంపై ఊరేగి దర్శనమిచ్చిన శ్రీనివాసుడు



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి) :రావులపాలెం వేంచేసియున్న శ్రీ అలివేలు మంగా పద్మావతి, శ్రీ ఆండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం నుంచి 13వ వార్షిక నవాహ్నిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభం కానున్నాయి. ఈ నెల 10వ తేదీ నుంచి 21వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనుండగా గురువారం వేకువజామున బ్రహ్మశ్రీ ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు, ఆలయ అర్చకులు వాడపల్లి కమలనాథ్ ఆచార్యులు, పెరవలి విజయలక్ష్మి ప్రసాద్ బ్రహ్మత్వంలో ఆలయ పాలకమండలి అధ్యక్షుడు పడాల పెద వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులు గోవింద మాలధారణ చేసారు. ఉదయం స్వస్తి వచనం, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అకల్మష హెూమం, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం సర్వసేనాపతి విష్వక్సేనుల వారి తిరుచ్చి వాహనోత్సవం పుర వీధుల్లో కన్నుల పండువగా జరిగింది. మేళ తాళాలు, బాజా భజంత్రీలు, కోలాట నృత్యాలు, బాణాసంచా కాల్పులు, గోవింద మాలదారుల గోవింద నామస్మరణతో ఈ గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. రాత్రికి స్వామి వారిని పెద్ద శేష వాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులు బైఠాయింపు



ప్రకాశంజిల్లా ప్రజాపాలన ప్రతినిధి:తమ సమస్యల పరిష్కారం కోసం ఏపీ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా ప్రకాశంజిల్లా ఒంగోలులోని మున్సిపల్ కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసినందుకు నిరసనగా ఒంగోలులోని ఒన్టౌన్ పోలీసు స్టేషను ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ కాంటాక్ట్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలోని కార్మిక సంఘాల నాయకులు బైఠాయించారు. దీర్ఘకాలికంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించమని అడిగేందుకు చేపట్టిన ఈ చలో విజయవాడకు వెళ్లేందుకు బయలుదేరుతున్న మున్సిపల్ కార్మికులను అక్రమంగా అరెస్టు చేసేందుకు తమ కార్యాలయం ఎదుట పహారా కాయడం దారుణమని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు చేపట్టిన ఆందోళనకు సీపీఎం అనుబంధ సంఘం కార్మిక సంఘం సీఐటీయూ నాయకులు కూడా పోలీసు స్టేషను ఎదుట బైఠాయించి తమ మద్దత్తు పలికారు. సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ ఒంగోలులోని తమ కార్మిక సంఘం నాయకులనే టార్గెట్ చేస్తూ వాళ్ల ఇళ్లకు వెళ్లి నాయకులను ఫాలో అవుతూ నాయకుడిని ఒక పోలీసు చొప్పున ఎంత మంది నాయకులు ఉంటే అంత మంది పోలీసులు నాయకులు దగ్గరికి వెళ్లి వారు ఎక్కడికి వెళ్తే అక్కడికి వెళ్లడంలాంటి పనులు చేస్తున్నారని అన్నారు.

# మోడీ -యోగి జోడి మన దేశానికి ఒక ధైర్యం

## బీజేపీ నేత గండ్రోతు వీరగోవిందరావు



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి) :దేశానికి అవసరమైనటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని అవినీతి లేని దేశంగా అభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టి బీజేపీకి విజయాల్ని కట్టబెడుతున్నారని సోము వీర్రాజు. బండి సంజయ్ సారథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోను భాజపా గద్దెనెక్కడం ఖాయమని బీజేపీ నేత గండ్రోతు వీరగోవిందరావు అన్నారు గురువారం నాడు వెలువడిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేయడంతో కమలం వికసించి కాషాయం రెపరెపలాడిందని ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలకు గాను నాలుగు చోట్ల భారతీయ జనతా పార్టీ విజయఢంకా మోగించడంతో గండ్రోతు ఆనందం వ్యక్తం చేశారు శుక్రవారం నాడు మండలం పరిధిలోని ఈతకోటలోని ఆయన స్వగృహంలో మాట్లాడుతూ దేశ భద్రత కోసం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే బీజేపీ జన హృదయాలలో మరోసారి చెరగని ముద్ర వేసుకుందన్నారు. మోడీ యోగి జోడి మన దేశానికి ఒక ధైర్యమన్నారు నీతి నిజాయితీతో దేశ భక్తి కల్గిన ఇద్దరు నేతలు వన్నె తెస్తున్నారు అపర చాణిక్యుడు అమిత్ షా.జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా వంటి ఎందరో బలమైన నేతలతో కమలం దళం సంకల్పం బలంతో ముందుకు సాగుతుందన్నారు ప్రతిపక్ష నాయకులంతా కాళ్లకు బలపాలు కట్టుకుని మరీ బీజేపీపై పగబట్టినట్టుగా ప్రచారం, దుష్ప్రచారం సాగించినా విపక్షాలకు నిరాశ తప్పలేదన్నారు.మరీ ముఖ్యంగా... వైరి పక్షాలన్నీ బూచిగా చూపిన వ్యవసాయ చట్టాల ప్రభావం ఏమీ లేదని తేలిపోయిందన్నారు బీజేపీపై ఎన్ని కట్టుకథలు అల్లినా నిజమేంటో ప్రజా ఓటర్లు గ్రహించి అధికార పీఠాన్ని బీజేపీకే అప్పగించాలని నిర్ణయించారన్నారు జాతీయవాదంతో జాతి సమగ్రత, సమైక్యత లక్ష్యంగా కొనసాగుతున్న బీజేపీ పాలనకు మహిళలు యువకులు మద్దతుగా నిలుస్తూ ఓట్ల రూపంలో దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వుతున్నారన్నారు ఒక గొప్ప ఉదాహరణగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని తీసుకోవాలన్నారు ప్రజల ఆశీస్సులతో ముప్పై ఏడేళ్ల తర్వాత వరుసగా రెండొవసారి యోగి ఆదిత్యనాథ్ సర్కార్ అధికారాన్ని దక్కించుకోవడం మరింత అభివృద్ధికి నాంది పడిందన్నారు బీజేపీని ముస్లిం వ్యతిరేక పార్టీగా, మతతత్వ పార్టీగా ముద్రవేసిన విపక్షాలకు యూపీలో బీజేపీ గెలుపు అతి పెద్ద చెంపపెట్టు అని ఆయన అన్నారు ఆ రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ముస్లిం ఓటర్లున్న స్థానాల్లో కూడా బీజేపీ ఘన విజయం సాధించిందని అందరు గ్రహించాలన్నారు హిందువులు తరతరాలుగా ఎదురు చూస్తున్న అయోధ్య రామమందిర నిర్మాణంతో పాటు.... కాశీలో జ్ఞానవాపి మసీదుకు కూడా రక్షణ కల్పిస్తూ కాశీ విశ్వనాథ్ కారిడార్ నిర్మించారని . ట్రిపుల్ తలాక్ నుంచి ముస్లిం మహిళలకు రక్షణనిచ్చింది నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీయేనని ఇది మత సామరస్యమో... లేక మతతత్వమో విపక్షాలే చెప్పాలన్నారు సమాజ్‌వాదీ హయాంలో పెంచి పోషించిన మాఫియా ముఠాలు, రౌడీయిజం నుంచి స్త్రీలందరికీ యూపీలో యోగి రక్షణ కల్పించారన్నారు.. యోగిజీ నాయకత్వం ముందు ముందు దేశ భవిష్యత్తుకు గొప్ప పునాది అన్నారు బీజేపీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ ఈ విధానాలు అమలవుతున్నాయి.ఏపీ తెలంగాణలో బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు త్వరలోనే మంచి రోజులొస్తాయన్నారు రెండేళ్ళ నుంచీ దేశ ప్రజలందరికీ ఉచితంగా కరోనా వ్యాక్సీన్ ఇవ్వడంతో పాటు, ప్రస్తుత ఉక్రెయిన్-రష్యా యుద్ధ సమయంలో అక్కడి నుంచి భారతీయులందరినీ ఒక్క పైసా కూడా వసూలు చెయ్యకుండా స్వదేశానికి తరలిస్తోందని ప్రధాని మోడీ పాలనపై ప్రజలు విశ్వాసంతో ఉన్నారన్నారు కేంద్రంలోని బీజేపీ మోడీ సర్కార్ దేశాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పరుస్తుందన్నారు ఈ ఎన్నికల్లో ఒక్క పంజాబ్‌లో మాత్రమే బీజేపి వెనుకబడిందని అక్కడి పరిస్థితిపై మా పార్టీ తప్పక సమీక్ష చేసుకుని భవిష్యత్తులో అక్కడా పాగా వెయ్యడం ఖాయమన్నారు ఏళ్ళ సంవత్సరాలుగా కాంగ్రెస్ చేసిన తప్పిదాలే వలనే హస్తం గుర్తుకు ఓట్లు వెయ్యడం లేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ కేవలం రెండు రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉందని త్వరలో కాంగ్రెస్ ముక్త భారత్ సాకారం కావడం ఖాయమన్నారు మరోవైపు ఫెడరల్ ఫ్రంట్ అంటూ బీజేపీకి వ్యతిరేకంగా తెలంగాణ సీఎం కేసీఆర్ కూడా నడుం బిగించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఇలానే ప్రవర్తించి బోర్లాపడ్డారన్నారు వారసత్వ రాజకీయాలకు భాజపా చమరగీతం పాడిందని రౌడీ ఇజంపై మాఫియాపై ఉక్కుపాదం మోపిన యోగి పాలనకు ఓటర్లు జై కొట్టడంతో అవినీతి పాలకులకు వణుకు మొదలయిందన్నారు రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు

## భారత అండర్ 19 క్రికెటర్ రషీద్ ఘనస్వాగతం



ప్రకాశంజిల్లా ప్రజాపాలన ప్రతినిధి : ఇటీవల యువ భారత్ ఐదోసారి ఐసీసీ అండర్ 19 వరల్డ్ కప్ క్రికెట్ జట్టును నెగ్గించడంలో ముఖ్య భూమిక పోషించి మన భారత దేశ కీర్తి ప్రతిష్టలు ను నిలిపిన ఆంధ్ర ముద్దు బిడ్డ షేక్. రషీద్ కు ఒంగోలులో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా రీజియన్ ఛైర్మన్ షేక్. ఖలీఫాతుల్లాబాషా స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఒంగోలు నగరంలోని గుంటూరు రోడ్డులో గల వి గ్రాండ్ హెూటల్ కాన్ఫరెన్స్ హాలులోజరిగిన కార్యక్రమం సందర్భంగా ఖలీఫాతుల్లాబాషా మాట్లాడుతూ కడప దర్గా నుంచి తన స్వగ్రామం గుంటూరుజిల్లాలోని పాతమల్లాయపాలెంకు వెళ్తూ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆహ్వానం మేరకు ఒంగోలు రావడం జరిగిందన్నారు. అతి చిన్న వయస్సులోనే క్రికెట్ రంగంలో భారతదేశంలోనే మంచి గుర్తింపు పొందిన రషీద్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ లీగల్ కార్యదర్శి జాజుల శ్రీనివాసరావు, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ వి.శ్రీకాంత్, అడ్వకేట్ యన్.శ్రీను, ఆదిల్ ఇన్నోవేషన్ క్లబ్ డైరెక్టర్ షేక్. అహీత్ తో పాటు రషీద్ తల్లిదండ్రులు షేక్. బాలిషా, షేక్. జ్యోతి, అన్నా షేక్. రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలి

గుడివాడ : గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డు కోర్టు భవనముల ప్రాంగణంలోని తన కార్యాలయంలో మహాలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ 11వ కోర్ట్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్ట్, ఎడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ లలో నాలుగు బెంచ్ లను ఏర్పాటుచేసి మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జడ్జి తెలియజేశారు. రాజీ మార్గమే రాచ మార్గమని రాజీ పడ్డ దగ్గ కేసుల కక్షి దారులు తమ న్యాయవాదులను సంప్రదించి లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలనిజడ్జి మహాలక్ష్మి సూచించారు. లోక్ అదాలత్ ద్వారా వెలువడేతీర్పుఅంతిమతీర్పనిఈసందర్భంగాజడ్జిమహాలక్ష్మి తెలిపారు.

## జిల్లా పోలీసు సిబ్బందికి సేవా పథకాలు



ప్రకాశంజిల్లా, ప్రజాపాలన ప్రతినిధి :ప్రకాశంజిల్లా పోలీసు శాఖలోని ఆర్మ్డ్ సిబ్బంది పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన పెరేడుకు జిల్లా ఎస్పీ మాలికా గార్గ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పెరేడ్ వాహనం ఎక్కి ప్లటూన్ల ఎస్పీ పరిశీలించారు. పెరేడును ఉద్దేశించి మాట్లాడుతూ పెరేడు పోలీస్ కల్చర్లో ఒక భాగమని, ఏఆర్ సిబ్బంది అద్భుతమైన పెరేడ్ ప్రదర్శన చేశారని అభినందించారు. పెరేడ్, స్పోర్ట్స్ మీట్ వంటివి సిబ్బందిలో టీమ్ వర్కును, క్రమశిక్షణను, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో దోహదపడతాయని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలగా కోవిడ్ ఉధృతి వలన పెరేడు నిర్వహించలేకపోయామని, ఇక నుండి పెరేడును క్రమపద్ధతిన నిర్వహించటం జరుగుతుందని, అలాగే హెూం గార్డులకు కూడా పెరేడ్ నిర్వహించటం జరుగుతుందని తెలియచేసినారు. ఏదైనా లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తినప్పుడు ఏఆర్ సిబ్బంది చాలా కీలకమని కాబట్టి అందరూ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఏఆర్ సిబ్బంది మానసికంగా, శారీరకంగా ఫిట్ గా ఉండాలని, వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, తరచుగా వ్యాయామం చేయాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే యూనిట్ డాక్టరుని సంప్రదించి తగిన చికిత్స పొందాలని, అలాగే వృత్తిపరంగా ఏవైనా సమస్యలు ఉంటే గ్రీవెన్స్ డేలో తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీసులు క్రమశిక్షణకు కేర్ ఆఫ్ అడ్రస్ అని, విధినిర్వహణలో సిబ్బంది చాలా క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఎస్పీ అశోక్ బాబు, డీఆర్ డీఎస్పీ బి.మరియాదాసు, దిశ డిఎస్పీ ఎ.పల్లపు రాజు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ మల్లికార్జునరావు, డీటిసి డిఎస్పి రామకృష్ణ, డీసీఆర్బీ రమణ, ఏఆర్ డీఎస్పీ రాఘవేంద్ర, డీపివో ఏవో, డీపివో ఏవో యం.సులోచన, పోలీసు యూనిట్ వైద్యులు భానుమతి, ఐసీసీఆర్ సీఐ బి.శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సిఐ రాంబాబు, ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, హరిబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, లిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 12, మార్చి 2022

# సంక్లిష్టమైన సవాలు

చదువు కోసం, బ్రతుకు తెరువు కోసం... ఉక్రెయిన్ వెళ్ళిన భారతీయ బాటసారులు అత్యధికులు ఎట్టకేలకు క్షేమంగా ఇంటి ముఖం పడుతున్నారు. భయానక, బీభత్స దృశ్యాలెన్నో చూస్తున్న వేళ... యుద్ధక్షేత్రం నుంచి వందల సంఖ్యలో మనవాళ్ళు క్షేమంగా తిరిగి వస్తుండడం ఒకింత ఊరట. ముఖ్యంగా బాంబుల వర్షంలో బయటపడే మార్గం లేని సుమీ నగర భారతీయ విద్యార్థుల సంగతి. అక్కడ మూడు హాస్టళ్ళలో ఉన్న దాదాపు 700 మంది విద్యార్థులు మంగళవారం సురక్షిత మార్గంలో ముందుగా 175 కి.మీ.ల దూరంలో మధ్య ఉక్రెయిన్‌లోని పోల్టావాకు 12 బస్సుల్లో బయలుదేరారు. అలా 'ఆపరేషన్ గంగ' అతి క్లిష్టమైన ఘట్టానికి చేరింది. నిజానికి, సోమవారమే ఈ పని జరగాల్సింది. కానీ, కాల్పుల విరమణకు అంగీకరించినట్టే అంగీకరించి, ఇరుపక్షాలూ అందుకు కట్టుబడలేదు. దాంతో, భద్రతా కారణాల రీత్యా తరలింపు సాధ్యం కాలేదు. బస్సెక్కిన విద్యార్థులను సైతం సోమవారం మళ్ళీ హాస్టళ్ళకు వెనక్కి పంపేయాల్సి వచ్చిందంటే, సుమీలో పరిస్థితి ఎలా ఉందో ఊహించవచ్చు. చివరకు ఐరాస భద్రతా మండలిలో భారత్ అసంతృప్తిని వ్యక్తం చేసి, దౌత్యపరంగా ఒత్తిడి పెంచడం ఫలితాన్నిచ్చింది. రష్యా, ఉక్రెయిన్ నేతలిద్దరికీ భారత ప్రధాని సోమవారం ఫోన్ చేసి, విద్యార్థుల తరలింపునకు సహకరించాలని కోరిన సంగతీ ప్రస్తావించాక ఎట్టకేలకు విద్యార్థుల నిరీక్షణకు తెర పడింది. మొత్తానికి, గత రెండు వారాల్లో 22500 మంది భారతీయులు ఉక్రెయిన్ నుంచి బయటపడితే, అందులో 16 వేల పైమంది 'ఆపరే షన్ గంగ'లో భాగంగా ప్రభుత్వ విమానాల్లో వెనక్కి వచ్చారు. ఇలా ఉండగా, బుధవారం ఉక్రె యిన్‌లో బాధిత నగరాలు ఆరింటిలో 12 గంటల కాల్పుల విరమణకు రష్యా, ఉక్రెయిన్‌లు అంగీకరించడం చిన్న సాంత్వన. కీవ్, ఖార్కివ్, మారియాపోల్‌ల నుంచి పౌరులు తరలిపోయేం దుకు మానవీయ కారిడార్లకు అంగీకారం కుదిరింది. శరణార్థుల సంక్షోభం మాటెలా ఉన్నా, మానవతా కారిడార్లతో వేలమంది ప్రాణాలతో సురక్షిత ప్రాంతాలకు పోవడానికి వీలు కలిగింది. యుద్ధం మొదలయ్యాక 20 లక్షల మంది ఉక్రెయిన్‌ను వదిలిపోయారు. ఒక్క మంగళవారమే 7 వేల మందిని సుమీ నుంచి తరలించారు. ఈశాన్య ఉక్రెయిన్‌లో, రష్యా సరిహద్దుకు 60 కి.మీ.ల దూరంలోనే ఉంటుంది సుమీ నగరం. పశ్చిమ సరిహద్దుకు వెయ్యి కి.మీల దూరంలోని ఖార్కివ్ కన్నా, తూర్పు సరిహద్దు దగ్గరి సుమీ నుంచి ఆగని కాల్పుల మధ్య తరలింపు సంక్లిష్టమైంది. అక్కడి సుమీ స్టేట్ యూనివర్సిటీలోని వైద్య కళాశాలల్లో దాదాపు 700 మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారు. సంక్లిష్ట యుద్ధ క్షేత్రంలో నడిమధ్యన ఉన్న సుమీలో హాస్టళ్ళలోని బంకర్ల నుంచి బయటకొస్తే ఎటు నుంచి ఏ క్షిపణి తాకుతుందో తెలియని పరిస్థితుల్లో, తిండీ నీళ్ళు కూడా కరవై, గడ్డ కట్టే చలిలో అవస్థ పడ్డారు. కాలినడకన కూడా పోలేని పరిస్థితుల్లో, వారికి ధైర్యం చెబుతూ, వారందరి తరలింపు కోసం చివరి దాకా శ్రమించిన ప్రభుత్వం సహా ప్రతి ఒక్కరినీ అభినందించాలి. 1986 జనవరిలో దక్షిణ యెమెన్‌లో అంతర్యుద్ధం చెలరేగినప్పుడు బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్ దేశీయులకు భిన్నంగా 850 మంది భారతీయులు తమ తరలింపు కోసం రోజులకొద్దీ వేచిచూశారు. భారత ప్రభుత్వం చివరకు ఓ వాణిజ్య నౌకను ఒప్పించి, మనవాళ్ళను స్వదేశానికి తేగలిగింది. 30 ఏళ్ళ తర్వాత 2015 ఏప్రిల్‌లో యెమెన్‌లో మళ్ళీ సంక్షోభం తలెత్తినప్పుడు 'ఆపరేషన్ రాహత్' ద్వారా 5 వేల మంది భారతీయులనూ, 41 దేశాలకు చెందిన వెయ్యి మంది పౌరులనూ భారత సర్కారు సురక్షితంగా తరలించింది. ఆ తర్వాత ఏడేళ్ళకు ఇప్పుడు మళ్ళీ ఉక్రెయిన్‌లో క్లిష్టమైన తరలింపు ప్రక్రియలో తలమునకలైంది. పాకిస్తానీ, బంగ్లాదేశీ, నేపాలీయులను సైతం రక్షించి, వారి మనసు గెలిచింది. ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ప్రత్యేకంగా ఉక్రెయిన్ వెళ్ళి, మన వాళ్ళ తరలింపు ప్రక్రియకు తోడ్పడడం విశేషం. సాధారణంగా ఇలాంటి తరలింపులకు ప్రచారార్భాటం లేని దౌత్య నీతి అవసరం. కారణాలేమైనా ఈసారి 'ఆపరేషన్ గంగ' పేరుతో మోడీ సర్కార్ చేపట్టిన తరలింపు ప్రక్రియ విమానాల్లో మంత్రుల హడావిడికీ, ఎన్నికల సభల్లో ప్రసంగాలకీ తావివ్వడం విచిత్రం. ఇవాళ ప్రపంచమంతటా ప్రవాస భారతీయుల సంఖ్య గణనీయంగా పెరిగింది. దాదాపు 1.33 కోట్ల పైగా భారతీయులు విదేశాల్లో ఉన్నారు. ఏటా 2 కోట్ల మంది అంతర్జాతీయ ప్రయాణాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడైనా ఉక్రెయిన్ లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైతే, అక్కడి మన దేశస్థులను సకాలంలో రక్షించుకోవడానికి వీలుగా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవడం అవసరం. అందుకు తగ్గట్టు సామర్థ్యాన్ని విస్తరించుకోవడం కీలకం. 1950ల నుంచి ఇప్పటి దాకా మన దేశం ఇలా 30కి పైగా తరలింపు ప్రక్రియలను నడిపింది. చరిత్రలోని అపారమైన ఆ అనుభవాన్నీ, అనుసరించిన పద్ధతులనూ, నేర్చుకున్న పాఠాలనూ కలబోసి వాటిని వ్యవస్థీకృతం చేయాలి. దౌత్య సిబ్బందికి కూడా విపత్కర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలనే దానిపై ముందుగా ప్రత్యేక శిక్షణనివ్వాలి. యుద్ధక్షేత్రాల్లో పనిచేయాల్సి వస్తే ఉపకరించేలా విదేశాంగ సర్వీసు శిక్షణార్థు లకు ఆర్మీ, లేదంటే పోలీసులతో శిక్షణనిప్పించవచ్చు. అలా చేస్తే, దాహం వేసినప్పుడు బావి తవ్వడం కాకుండా రాబోయే విపత్తులకు ముందుగానే సిద్ధమై ఉంటాం. సాధన, సన్నద్ధత ఉంటే... ఏ సమస్య నుంచైనా సులభంగా బయటపడగలమని వేరే చెప్పనక్కర లేదు. ఉక్రెయిన్‌లో గాలిలో కలసిపోయిన అమాయక భారతీయ విద్యార్థి ప్రాణాలు ఆ సంగతిని గుర్తు చేస్తూనే ఉంటాయి!

# న్యాయ కోవిదుని పక్షపాతం!




న్యాయశాస్త్ర నిపుణులు మాడభూషి శ్రీధర్ తెలుగురాష్ట్రాల మధ్య సాగునీటి వివాదాల్లో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న దుర్విధానాలను తూర్పారపడుతూ మార్చి 4న 'తెలుగు ఆనకట్టల దురాక్రమణ చెల్లదు' శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వ్యాసం రాశారు. అందులో ఆయన తెలంగాణ ప్రయోజనాలను మాత్రమే పరిరక్షించే లక్ష్యంతో, తన వాదనకు బలం అవసరమైనప్పుడు మాత్రమే ఆంధ్రప్రదేశ్‌ను కలుపుకొని, తెలుగు రాష్ట్రాల సాగునీటి ప్రాజెక్టుల వివాదంలో కేంద్రప్రభుత్వాన్ని ముద్దాయిగా నిలబెట్టారు. చట్టబద్ధత కలిగి, అమలులో ఉన్న ట్రిబ్యునల్ తీర్పును తుంగలో తొక్కి కృష్ణలో ఫిఫ్టీ ఫిఫ్టీ వాటా కావాలంటున్న తెలంగాణను ఒక్కమాట కూడా తప్పు పట్టలేదు. పైగా తాను కూడా అదే వాదనను పరీవాహక ప్రాంత సిద్ధాంతంతో ముడిపెట్టి చాకచక్యంగా రోప్ డ్యాన్స్ చేశారు. 'తెలంగాణలో 70శాతం కృష్ణ జలాలు ప్రవహిస్తుంటే 50శాతం వాటా కూడా ఇవ్వరా' అని మాడభూషి ప్రశ్న వేశారు. 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత-అంతర్ రాష్ట్ర నదీ జలాలను కేంద్ర ప్రభుత్వం గాని నదీ బోర్డులు గాని తుదకు సుప్రీంకోర్టు కూడా పంపిణీ చేసే అవకాశం లేదని మాడభూషి శ్రీధర్‌కు తెలియదని భావించలేం. ప్రస్తుతం అమలులో ఉన్న బచావత్ ట్రిబ్యునల్ ఉనికిని కూడా ఆయన గుర్తించని ఫలితంగా దాని కేటాయింపులను పరిగణించలేదు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులతో నిమిత్తం లేకుండా ఫిఫ్టీ ఫిఫ్టీ పద్ధతిలో నీటిని పంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న వాదనను శ్రీధర్ కూడా తెర మీదకు తెచ్చారు. 'ఇది రాజ్యాంగ అధికరణలు 21, 14 ప్రకారం సమానత్వానికి సంబంధించిన అంశం. ఈ రెండు నదులు ప్రవహిస్తున్న అన్ని రాష్ట్రాల మధ్య వాటాలను పునఃకేటాయించాలి' అని చెబుతూ, అంతకే పరిమితం కాకుండా 'కనీసం ఆంధ్ర తెలంగాణ మధ్య నదీ జలాల వాటాలు నిర్ణయించరు. ప్రాజెక్టులను అనుమతించరు. ట్రిబ్యునల్ వేయరు. నీటి కేటాయింపులు చేయరు. ప్రాజెక్టులను కట్టనీయరు...' అని చాలా అంశాలు ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నడుస్తున్న సాగునీటి ప్రాజెక్టుల వివాదం వేరు, రాష్ట్రాలకు చెందిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం తలదూర్చడం వేరు అనే అంశాన్ని శ్రీధర్ కావాలనే మరుగుపర్చి, రెండింటిని కలగాపులగం చేసి, అన్నింటికీ కేంద్రాన్నే ముద్దాయిని చేసి చట్టబద్ధతగల ట్రిబ్యునల్ తీర్పును తుంగలో తొక్కుతున్న తెలంగాణకు చాకచక్యంగా ఛత్రం పట్టారు. బచావత్ ట్రిబ్యునల్ 1960లో బేసిన్‌లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ప్రాతిపదికగా తీసుకొని కృష్ణ బేసిన్‌లోని మూడు రాష్ట్రాల మధ్య నీటిని పంపిణీ చేసింది. ఈ సందర్భంగా, కారణాలు ఏవైనా సరే, తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగి ఉంటే, అది బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపులు జరిగినప్పుడు తప్ప 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు కాదని గుర్తించాలి, అదే మాట చెప్పాలి. లేదంటే తెలంగాణ వాదనను భుజానికెత్తుకోవడమే! ఆయన మాటవరసకు మొత్తం కృష్ణ బేసిన్ ప్రస్తావన తెచ్చారు, తర్వాత రెండు రాష్ట్రాల మధ్య అనే వాదన తెచ్చి తన అంతరంగాన్ని బయటపెట్టుకొన్నారు. అంతేకాదు, సెంటిమెంటును ప్రయోగిస్తూ హైదరాబాదుకు తాగునీటికి దేబిరించవలసి ఉంటుందన్నారు. తరతరాలుగా రాయలసీమ వాసులు గుక్కెడు నీటి కోసం పడుతున్న తపన ఆయనకు గుర్తుకురాకపోవడం యాదృచ్ఛికమేమీ కాదు. తెలంగాణ ప్రభుత్వం రాజకీయంగా కొత్త ట్రిబ్యునల్ వేయమని కోరవచ్చు కానీ, న్యాయబద్ధంగా లేదా సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా అంటూ కొత్త ట్రిబ్యునల్ నియామకం గురించి శ్రీధర్ ప్రస్తావించడమే ఆశ్చర్యం. ఎందుకంటే బచావత్ ట్రిబ్యునల్‌కు కొనసాగింపుగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ నియామకం జరిగి, అవార్డు ప్రకటించబడి, సుప్రీంకోర్టు స్టే వల్ల త్రిశంకు స్వర్గంలో ఉంది. దాన్ని బయటపడవేసేందుకు కర్ణాటక మహారాష్ట్రలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఇదిలా ఉండగా, రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన నాటికి రెండు రాష్ట్రాల మధ్య ప్రాజెక్టులవారీగా పంపిణీ కాని నీరు ఉంటే పంపిణీ చేయాలని (బచావత్ ట్రిబ్యునల్ ఈ పాటికే పంపిణీ చేసింది), నీటి ఎద్దడి రోజుల్లో ప్రొటోకోల్ నిర్ణయించే బాధ్యతను బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ జరుపుతోంది. ఇంతకన్నా కొత్త ట్రిబ్యునల్ వచ్చి సాధించేదేమిటి? ఆంధ్రప్రదేశ్‌లో వినియోగంలో ఉన్న నీటికి ఎసరు పెట్టడమే. అప్పట్లో బచావత్ ట్రిబ్యునల్ ఇది ఊహించి కాబోలు తాము కేటాయించి వినియోగంలో ఉన్న నీటికి రక్షణ కల్పించింది. మూడు రాష్ట్రాల మధ్య జరిగిన నీటి కేటాయింపులు పక్కనబెట్టి కేవలం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తిరిగి పంపిణీకి మరొక ట్రిబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం డిమాండు చేయడం అర్థం చేసుకోగలం గాని, ఒక న్యాయశాస్త్ర నిపుణుడిగా మరొక ట్రిబ్యునల్ ఎందుకు వేయరు అని శ్రీధర్ నిలదీయడమంటే తెలంగాణ పక్షాన వాదించడమే. తెలంగాణ వాదనతో ఆర్టికల్ రాసే స్వేచ్ఛ ఆయనకు ఉన్నదని అనుకున్నా, ఈ మొత్తం ఎపిసోడులో కేంద్ర ప్రభుత్వాన్ని మాత్రమే బోనులో పెట్టి తెలంగాణ అసంబద్ధ వాదనలను ప్రస్తావించకపోవడంతో అన్ని రాష్ట్రాల తరఫున కేంద్రాన్ని దుయ్యబట్టే అర్హత ఆయన కోల్పోయారు. నేడు తెలుగు రాష్ట్రాల జుట్టు కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్నదంటే దానికి కేంద్రం దూకుడుతో పాటు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం స్వయం కృతాపరాధం కారణమని శ్రీధర్ ఎందుకు గుర్తించలేదు? ఆయకట్టుకు నీటి అవసరం లేకున్నా, బోర్డుతో పాటు ఆంధ్రప్రదేశ్ ఎంత మొత్తుకున్నా తెలంగాణ విద్యుదుత్పత్తి సాగించడం, విలువైన నీటిని సముద్రం పాలు చేయడం శ్రీధర్ సమర్థించుతారా? తెలంగాణ దుడుకుతనం సుప్రీంకోర్టు వరకు వెళ్లడం, తుదకు కేంద్రం జోక్యం చేసుకోవడం గురించి ఆయన తెలియదా? మాడభూషి శ్రీధర్ తెలంగాణకు చెందిన ప్రాజెక్టుల పేర్లు చెప్పలేదు గాని అనుమతులు లేవని రూ.35వేల కోట్లు వ్యయం చసిన ప్రాజెక్టులను కేంద్రం నిలిపివేసిందని ఆరోపించారు. అంతర్ రాష్ట్ర నదులపై ఎవరికి వారు తమ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర జలసంఘం అనుమతులు లేకుండా ప్రాజెక్టులు నిర్మించుతున్నందున కేంద్రం కూడా ఇదే అవకాశంగా మరికొంత హద్దులు మీరి రాష్ట్రాలపై అధికారాన్ని చెలాయిస్తున్నందున శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని మాత్రమే నిందించి ప్రయోజనం లేదు. పరస్పరం ఫిర్యాదులతో కేంద్రానికి అవకాశం ఇచ్చిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, ప్రధానంగా గిల్లికజ్జాలు పెంచి పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రికి ముందుగా సలహా ఇవ్వండి.

# గెలుపు ఏకపక్షమే!

సార్వత్రిక ఎన్నికలకు ముందు 'మినీ వార్'గా అందరూ అభివర్ణించిన అయిదు ఉత్తరాది రాష్ట్రాల ఎన్నికలలో 'వార్ వన్ సైడ్' అయింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న 4 రాష్ట్రాల్లోనూ మరోసారి పీఠం దక్కించుకొని, బీజేపీ 'బుల్‌డోజర్'లా సాగింది. 5 రాష్ట్రాల్లో మూడింటిని ఒంటి చేతితో గెలుచుకున్న బీజేపీ, హంగ్ వచ్చిన గోవాలో సైతం మెజారిటీకి తగ్గిన ఒక్క సీటుకూ స్వతంత్రుల మద్దతు తీసుకొని, మరోసారి పీఠమెక్కడానికి సిద్ధమవుతోంది. మిగిలిన అయిదో రాష్ట్రం పంజాబ్ ఫలితం సైతం ఊహాతీతంగా ఏమీ లేదు. అక్కడ బలం లేని బీజేపీని పక్కకు నెట్టి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తన చీపురుతో కాంగ్రెస్‌ను ఊడ్చేసింది. సీఎం సీటు కోసం సొంత పార్టీలోనే అంతర్గత పోరాటాలకు పరిమితమైన పంజాబ్ కాంగ్రెస్ చతికిలపడింది. వెరసి, జాతీయ స్థాయిలో బీజేపీకి విశ్వసనీయమైన లౌకికవాద, ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయ సృష్టిలో ప్రతిపక్షాలు విఫలమయ్యాయి. నిజానికి, యూపీలో 322 సీట్ల స్థాయి నుంచి బీజేపీ కొన్ని పదుల సీట్లను కోల్పోయినా, ఓటింగ్ శాతాన్ని పెంచుకుంది. అఖిలేశ్ యాదవ్ సారథ్యంలోని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) మునుపటి కన్నా 70 సీట్లకు పైగా గెల్చుకున్నా, అధికార పీఠానికి దూరంగానే మిగిలిపోయింది. సంక్లిష్ట కుల, ప్రాంత సమీకరణలతో బహుముఖ పోటీ ఉండే యూపీ లాంటి రాష్ట్రం ఈసారి కేవలం బీజేపీ, ఎస్పీల ద్విముఖ పోరుగడ్డగా మారిపోవడం గమనార్హం. ఈ పోట్లగిత్తల మధ్య బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ), కాంగ్రెస్ నలిగిపోయాయి. ప్రియాంక పగ్గాలు తీసుకొని ప్రచారం చేసినా, యూపీలో 3 శాతం కన్నా తక్కువ ఓట్లకే కాంగ్రెస్ పరిమితమైతే, ఒకప్పుడు యూపీ రాజకీయాలను శాసించిన బీఎస్పీ అవసానావశిష్టంగా మారిపోవడం మరో విషాదం. బడుగు వర్గాలకు 'రేషన్' గూండా గిరీకి దూరంగా శాంతిభద్రతల 'శాసన్' యూపీలో బీజేపీకి కలిసొచ్చాయి. ఇంటింటా శౌచాల యాలు, చీకటి పడ్డా బయటకు రాగల ధైర్యమిచ్చే 'సురక్ష' లాంటివి మహిళలను భారీగా బీజేపీ వైపు నిలిపాయి. దశాబ్దాలుగా లేని విధంగా యూపీలో అధికార పక్షాన్నే రెండోసారీ పీఠమెక్కించాయి. ఎన్నికలలో గెలుపోటములు ఎక్కువగా భావనాత్మక అంశాల మీదే తప్ప, అసలు వాస్తవాల మీద ఆధారపడవంటారు. కోవిడ్ నిర్వహణలో వైఫల్యం, ధరల పెరుగుదల, ఉపాధి లేమి, రైతు ఉద్యమాలు, మధ్యతరగతి కష్టాలు, అధికారపక్షానికి సాధారణంగా ఎదురయ్యే వ్యతిరేకత లాంటి వేవీ బీజేపీ గెలుపును ఆపలేకపోయాయి. ప్రతి సందర్భంలో 'వందేమాతరం, భారత్ మాతాకీ జై' నినాదాలతో జాతీయతావాదానికి పేటెంట్ హక్కు తమదేనన్న భావన కలిగించడం బీజేపీ వ్యూహచతురత. భావోద్వేగాలను ప్రేరేపించే ఈ ప్రయత్నం తాజా ఎన్నికల్లోనూ ఫలించింది. పార్టీ అధికారంలో ఉన్న యూపీలో లఖీమ్‌పూర్ ఖేరీ, హాథ్రస్ లాంటి ఘటనలు, ఉత్తరాఖండ్‌లో సీఎంల మార్పులు, గోవాలో అంతర్గత బలహీనతల లాంటి ప్రతికూలతలున్నా %--% ఓటర్ల తీర్పు మాత్రం బీజేపీకే అనుకూలించింది. పోటాపోటీ ఉంటుందన్న ఉత్తరాఖండ్‌లో తుది తీర్పు కాంగ్రెస్‌కు షాక్. బీజేపీ, మోదీ ప్రభంజనాలకు ఇప్పటికైతే తిరుగులేదనే భావనను ఈ ఎన్నికలు కలిగించాయి. విశ్లేషకుల మాటల్లో చెప్పాలంటే, బూత్ స్థాయి వరకు పాతుకుపోయిన బలమైన యంత్రాంగం, ఏడేళ్ళ పైచిలుకు పాలనానుభవం, తీరని విస్తరణ దాహం బీజేపీకి ఇప్పుడు పెట్టని కోటలు. విభిన్న సమీకరణాల ఎన్నికల రాజకీయాల నిర్వహణలో ప్రస్తుతం దేశంలో మరే పార్టీ దానికి సాటి లేవు, పోటీ కావు. జాతీయ పార్టీ కాంగ్రెస్ దేశంలో ఇప్పుడు ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో మాత్రమే అధికారానికి పరిమితమైంది. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు రాష్ట్రాలను కూడా తమ ఖాతాలో వేసుకుంటామని బీజేపీ తొడగొడుతోంది. పంజాబ్ ఓటమి కాంగ్రెస్ స్వయంకృతాప రాధమే. సీఎం పీఠం కోసం సిద్ధూ లాంటి సొంత పార్టీ నేతల ఆత్రం, అమరీందర్ తొలగింపు సహా అనేక అంశాల్లో అధిష్ఠానం తప్పులు పార్టీకి మరణశాసనం రాశాయి. పంజాబ్‌లో 'ఆప్' చరిత్రాత్మక మెజారిటీ సాధించిన వైనం చెప్పుకోదగ్గది. తీవ్రవాది అంటూ నిందించినా, అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి, సంక్షేమాల కార్డుతో కేజ్రీవాల్ పంజాబ్ కోటపై జెండా పాతారు. కాంగ్రెస్, బీజేపీ తర్వాత దేశంలో ఒకటికి రెండుచోట్ల అధికారంలో ఉన్న పార్టీ అనే ఘనతను 'ఆప్'కు కట్టబెట్టారు. అయితే, ఈ అసెంబ్లీ ఎన్నికల గెలుపు 2024 సార్వత్రిక ఎన్నికలకు బీజేపీ విజయాన్ని సుస్థిరం చేస్తుందా అన్నది ప్రశ్న. తాజా విజయోత్సాహంలో మోదీ అవునంటున్నా, అప్పుడే ఏమీ చెప్పలేం. మోదీ పాపులారిటీని, దేశవ్యాప్తంగా మానసిక సానుకూలతను కచ్చితంగా పెంచాయి. ఈ ఫలితా లతో ఆగస్టులో రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాలపై ఆధారపడాల్సిన అవసరం బీజేపీకి తగ్గిపోనుంది. ఈ ఏడాదే వచ్చే కశ్మీర్, గుజరాత్ ఎన్నికల్లోనూ ఈ హవా కొనసాగితే ఆశ్చర్యం లేదు. ప్రతిపక్షాల సంగతికొస్తే, జాతీయ వేదికపై ఇక బీజేపీకి ప్రధాన ప్రత్యర్థి స్థానాన్ని కాంగ్రెస్ కోల్పోతుంటే, ఆ లోటు భర్తీకి ఆప్, తృణమూల్ సహా అనేకం పోటీ పడుతున్నట్టు కనిపిస్తోంది. ఒక రకంగా ఇది కాంగ్రెస్‌కు ఆఖరి మేలుకొలుపు. ఇప్పటికైనా నాయకత్వ లోపాలను సరిదిద్దుకోకపోతే కాంగ్రెస్‌కు భవిష్యత్తు కష్టమే. ఒక్క కాంగ్రెస్‌కే కాదు... ఇతర ప్రతిపక్షాలకూ ఈ ఎన్నికల ఫలితాలు పాఠం నేర్పాయి. ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా కలసి పోరాడితే తప్ప, మోదీనీ, బీజేపీనీ 2024లోనైనా సరే ఎదుర్కోవడం అంత సులభం కాదని స్పష్టం చేశాయి. కానీ, పీఠం మీద పైచేయి కోసం కాంగ్రెస్, కాంగ్రెసేతర కూటములుగా చీలి కలహించుకుంటున్న ప్రతిపక్షాలకు ఈ వాస్తవం తలకెక్కుతోందా?

## ఆంగ్ల భాష పై పట్టు సాధించాలి



మచిలీపట్నం,ప్రజాపాలన ప్రతినిధి : నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాష పై పట్టు సాధించాలని, అప్పుడే ఉన్నత స్థితికి చేరుకోవచ్చని కృష్ణా విశ్వవిద్యాలయు ఆంగ్ల విభాగ సహాయు ఆచార్యులు డా.కోటేశ్వరరావు అన్నారు. స్థానిక లేడీ అంప్తిల్ కళాశాల అవరణలో వున్న సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఆయన అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది నుండి జిల్లాలో పలు పాఠశాలలో, వసతి గృహాలలో విద్యార్ధిని, విద్యార్ధులు కోసం స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. పేద విద్యార్ధుల కోసం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు పి. సంజీవరావు, వసతి గృహ సంక్షేమ అధికారిణి నటరాజ రాణి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి నేషనల్ హైవే రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు తీసుకోండి: ఎంపీ భరత్ రామ్



రాజమహేంద్రవరం, ప్రజా పాలన ప్రతినిధి: రాజమండ్రి లాలాచెరువు జంక్షన్ నుండి మోరంపూడి జంక్షన్ వరకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా అధికారులతో డ్రైవ్ నిర్వహించిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాని భరత్ రామ్. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్పి లతా మాధురి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేంద్ర, రీజినల్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ రంగనాయకులు, ట్రాఫిక్ డి యస్ పి, సర్కిల్ ఇన్స్పెక్టర్స్, లా మరియు ఆర్డర్ పోలీస్ అధికారులు, రహదారుల శాఖ ఈఈ మధుసూదనరావు మరియు నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు. లాలాచెరువు జంక్షన్ వద్ద వున్న హైవే పరిస్థితులు, ట్రాఫిక్ నియంత్రించే విషయంలో, సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎంపీ భరత్. అక్కడ నుండి బయలుదేరి మోరంపూడి జంక్షన్ వద్దకు చేరుకొని అక్కడ పరిస్థితులు సమీక్షించారు. ఈ డ్రైవ్ లో వైస్సార్సీపీ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయండి



రాజమహేంద్రవరం సిటీ: ప్రజా పాలన ప్రతినిధి: మార్చ్ 28,29 తేదీలలో సార్వత్రిక సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. జిల్లాలో సమ్మె విజయవంతం చేసేందుకు సమ్మె సన్నాహక సమావేశం గురువారం నగరంలోని స్థానిక నందం గానిరాజు సెంటర్ లో గల సి.ఐ.టి.యు కార్యాలయంలో కె.ఎస్.వి రామచంద్ర రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి ఎస్.ఎస్ మూర్తి, ఏ.ఐ.టి.యు.సి జిల్లా అధ్యక్షులు నల్లా.రామారావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక , ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకం గా మార్చి 28,29 న దేశ వ్యాపిత సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయన్నారు. దేశం లో ప్రభుత్వరంగ సవస్థలను దేశీయ, విదేశీ కంపెనీలకు అమ్మేస్తున్న మోడీ ప్రభుత్వానికి ఈ సమ్మె ద్వారా గట్టి హెచ్చరిక ఇవ్వాలని అన్నారు.కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చారని అన్నారు.కరోనా మహమ్మారి ధాటికి ప్రజలు బలిపోయారని అలాంటి ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రజలపై మరిన్ని బారాలు మోపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యూ నాయకులు బి.పూర్ణిమరాజు, ఏ.ఐ.టీ.యూసీ నాయకులు ఎస్ రమణ, కె. రామకృష్ణ ,పి.దేవుడు బాబు, ఈ ఇన్సూరెన్స్ యూనియన్ నాయకులు ఈశ్వర రావు,ఎస్ నారాయణ,బ్యాంక్ ఎంప్లాయిస్ నాయకులు ఎన్ లక్ష్మీపతి, బి.ఎస్.ఎన్.ఎల్ నాయకులు కె మురళి కృష్ణ పాల్గొన్నారు.

## వీరవల్లి రైతు భరోసా కేంద్రం నిర్మాణ పనుల ప్రారంభం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి11:బాపులపాడు మండలం వీరవల్లి జడ్పీ హైస్కూల్ సమీపంలో 21లక్షల 50 వేల రూపాయల నిధులతో నిర్మించే ఆర్.బి.కే సెంటర్ స్థలాన్ని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఏఈ జయరాజు సచివాలయం ఇంజినీర్ అసిస్టెంట్లు చేత కొలతలు( ఫెగ్ మార్కింగ్) వేయించారు. 5 సెంట్లు స్థలంలో ఆర్ బి కే -1 నిర్మాణం చేపడుతున్నారు. సాధ్యమైనంత త్వరగా ఆర్ బి కే భవనం నిర్మాణ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని ఏఈ జయరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ జయరాజు , గ్రామ వైయస్సార్ సిపి కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్ , పాలక వర్గ సభ్యుడు పిల్లా రామరావు , జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యా కమీటి వైస్ ఛైర్మన్ చందురాజ,మొర్ల అంజనేయలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వరుణ్ , సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడే వైయస్సార్ సిపి జెండా ఆవిర్భావ దినోత్సవం



నరసరావుపేట. మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ది12- 3 -2022 శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక ప్రకాష్ నగర్ 60 అడుగుల రోడ్డు నందుగల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు వైయస్సార్ పార్టీ జెండా ఆవిష్కరణ మరియు కేక్ కటింగ్ కార్యక్రమం ,స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం, మరియు పట్టణంలోని పలు ప్రాంతాల్లో గల దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించే కార్యక్రమములు నిర్వహించనున్నారు. కావున వై ఎస్ ఆర్ సి పి పార్టీ నాయకులు , వార్డు ఇన్చార్జి లు, రేషన్ డీలర్లు ,కార్పొరేషన్ డైరెక్టర్లు ,ఎంపీపీ ,జడ్పిటిసి లు, ఎంపిటిసిలు ,కార్యకర్తలు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ మరియు మహిళా కార్యకర్తలు అందరూ రేపు ఉదయం తొమ్మిదిన్నర గంటలకు పార్టీ కార్యాలయానికి రావలసిందిగా కోరుచున్నాము .

# నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా మారిసెట్టి సూరిబాబు



మార్చి 11 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా మారిసెట్టి సూరిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ మట్టా వీరబాబు గౌడ్, నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా మారిసెట్టి సూరిబాబును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో జిల్లాపరిషత్, జెడ్పిటీసీ, మండల పరిషత్, ఎంపీటీసీ కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్బంగా మారిసెట్టి సూరిబాబును సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు మారిసెట్టి సూరిబాబు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ముస్లిం మైనారిటీలకు నమ్మక ద్రోహం చేసిన వైసిపి ప్రభుత్వం



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :ముస్లిం మైనారిటీలకు నమ్మక ద్రోహం చేసిన వైసిపి ప్రభుత్వంలిఎన్నికల ప్రచారంలో హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం లను చిన్నచూపు చూస్తున్న వైసిపి ప్రభుత్వం. బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల మండలం, కర్లపాలెం మండలం, పిట్టలవానిపాలెం మండలలోని తాసిల్దార్ కార్యాలయాలలో అధికారులకు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తెలుగు దేశం ప్రభుత్వం లో పేద ముస్లిం లకు ఇచ్చినటువంటి దుల్హన్ పథకాన్ని రద్దుచేయడం బాధాకరం.గత తెలుగుదేశం ప్రభుత్వం హయాములో పేద ముస్లింలకు పెళ్ళి కానుక కింద దుల్హన్ అనే పథకం ద్వారా ప్రభుత్వం 50,000 వేల రూపాయలు పెళ్ళికానునగా పెళ్ళి రోజే అందించడం జరిగేది.ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల వాగ్దానంలో భాగంగా ప్రతి పేద ముస్లిం యువతుల వివాహానికి లక్ష రూపాయలు అందజేస్తాను అని హామీ ఇచ్చినారన్నారు. కానీ ప్రస్తుతం ఇచ్చిన వాగ్దానాన్ని నిరవేర్చకుండా ముస్లిం మైనారిటీలను నమ్మించ్చి మోసం చేసింది ఈ ప్రభుత్వం అన్నారు. ఆర్థిక ఇబ్బందులు కారణంగా వివాహం కాని ఎంతో మంది ముస్లిం యువతులు ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు.కావున ఇకనైనా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మండల, కర్లపాలెం మండలం, పిట్టలవానిపాలెం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ముస్లిం ప్రజలు ముస్లిం మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల 14 నుండి 20 తారీఖు వరకు రిలే నిరాహార దీక్షలు: ఎమ్మార్పీఎస్



నరసరావుపేట .మార్చి 11. ప్రజా పాలన ప్రతినిధి : నరసరావుపేటకు పల్నాడు జిల్లా ను గుర్రం జాషువా జిల్లాగా పేరుపెట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20వ తారీకు వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు, గుర్రం జాషువా పల్నాడు జిల్లా కమిటీ తెలిపారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఇటీవల జరిగినటువంటి పల్నాడు జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం నరసరావుపేట నియోజకవర్గ సమావేశం నరసరావుపేట టౌన్ లో ఏర్పాటు చేయడం జరిగింది. నరసరావుపేట నూతన జిల్లాగా ఏర్పడిన సందర్భంగా నరసరావుపేట గుర్రం జాషువా పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పల్నాడు కు సంబంధించి ఏడు నియోజకవర్గాలలోని ప్రతి మండలంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు 14 వ తారీకు నుండి 20వ తారీకు వరకు రిలే దీక్షలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కూచిపూడి సత్య మాదిగ. రాష్ట్ర నాయకులు ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ. రాములు మాదిగ. %మీఖీ% నాయకులు సురేష్ మాదిగ. జిల్లా నాయకులు జంగాల శ్రీను మాదిగ. జోజి మాదిగ. నరసరావుపేట మండలం ఇంచార్జ్ మల్లవరపు బాబు మాదిగ. నరసరావుపేట టౌన్ ఇన్చార్జ్ గుండాల నగేష్ మాదిగ. సోషల్ మీడియా ఇంచార్జ్ లు నూనె చంటి మాదిగ. గుండాల రవి కిరణ్ మాదిగ. టౌన్ %మీఖీ% గర్నెపూడి సురేంద్ర మాదిగ .తదితరులు పాల్గొన్నారు

## కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



నరసరావుపేట. మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి : వైసిపి పాలన పై ప్రజలు విసుగు చెంది ప్రజలు టిడిపి వైపు మొగ్గు చూపుతున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.నరసరావుపేట పట్టణంలో టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నాదెండ్ల మండలం కనపర్రు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మల్లవరపు బాబు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అధికారంలో వచ్చేందుకు పాదయాత్ర దీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.పాదయాత్ర చేపట్టిన మల్లవరపు బాబు మెడలో దీక్షా మాల వేసి పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డా??చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చేందుకు టీడీపీ నాయకులు మల్లవరపు బాబు పాదయాత్ర దీక్ష చేపట్టటం అభినందనీయమని అన్నారు.రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గములలో పాదయాత్ర చేసి టిడిపి నాయకులు,కార్యకర్తలను చైతన్య పరుస్తారని అన్నారు.రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు.వైసిపి పాలనకు ప్రజలు తప్పకుండా చరమగీతం పాడతారని అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అధికారంలో వచ్చేందుకు నాయకులు,కార్యకర్తలు సైనికులగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,మబు,మెడబలిమి నవీన్, పొత్తూరి శ్రీను,బాషా పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయం కోసం రోడ్డెక్కిన బీసీ మహిళలు: డీఎస్పీ కార్యాలయం ముట్టడి



నందిగామ మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి: రెండు రోజుల క్రితం ముప్పాళ్ళ గ్రామంలో ఇద్దరు మహిళ ల ను దారుణంగా కొట్టిన ఘటన ప్రజాగ్రహానికి గురిచే సింది వివరాల్లోకి వెళితే నందిగామ బీసీ కాలనీకి చెం దిన మహిళలుఆడవారికి సంబంధించిన చిన్న చిన్న వస్తువులు అమ్ముకోవడానికి గ్రామగ్రామాన తిరుగు తూ ఉంటారు అదే క్రమంలో ఎనిమిదో తారీకు ము ప్పాళ్ల గ్రామంలో కర్నాటి సామ్రాజ్యం సంధ్య అప్పా రావు అనే వారింటికి వస్తువులను అమ్మే నిమిత్తం వెళ్లి తర్వాత తిరిగి ఇంటికి చేరుకునే ప్రయత్నంలో బస్ కోసం నందిగామ రావడానికి ఎదురుచూస్తున్న క్రమంలో పైన పేర్కొన్న వారు ఇంకా కొన్ని వస్తువులు కావాలని బండి మీద మా ఇంటికి తీసుకెళ్లి వాళ్ళింట్లో బంగారం దొంగిలించారని దారుణంగా హింసించి వి వస్త్రలను చేసి కొట్టి పంపించారు కానీ బంగారు నగలు వారింట్లో దొరికినవి. ఆగ్రహించిన మహిళలు నిందితు లను వెంటనే సంబంధిత సెక్షన్ల కింద అరెస్టు చేయా లని నేషనల్ హైవే ని దిగ్బంధించి నారు. దీనిపై స్పం దించిన స్థానిక డిఎస్పీ నాగేశ్వరెడ్డి రూరల్ సిఐ నాగేం ద్రబాబు ఎస్సై జి రామకృష్ణ స్పందిస్తూ మొత్తం ఐదు గురు నిందితుల్లో ముగ్గురిని శుక్రవారం ఉదయం అ రెస్టు చేశామని మిగిలిన ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని వారిని కూడా సాధ్యమైనంత త్వరగా అరె స్టు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులుఅంగడాల పూర్ణ తదితరులు పాల్గొన్నారు

## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న గరికపాటి...



ఆత్రేయపురం (ప్రజాపాలన ప్రతినిధి) :తూర్పుగోదవరిజిల్లా కొత్తపేట నియోజకవర్గం కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ని సతేసమేతంగా దర్శించుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ శ్రీశ్రీశ్రీ గరికపాటి నరసింహారావు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు,ఆ లయకార్య నిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణ రాజు ఆలయ సిబ్బంది ఘనస్వాగతం పలికారు.ఆలయ అృకులతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గరికిపాటి నరసింహారావు కు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు..

# బిజెపి సంబరాలు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి : తాను మొక్కుకొన్న మొక్కుబడి 108 కొబ్బరికాయు లను,సత్తెనపల్లి పట్టణంలోని,వడ్డవల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో, ధ్వజస్తంభం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టిన సత్తెనపల్లి పట్టణంలో బీజేపీ సీనియుర్ నాయుకులు శ్రీ ఛందోలు వెంకటమల్లికార్జునరావు గారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను బీజేపీ కనుక ఇటివల జరిగిన ఎన్నికల్లో విజయం సాధిస్తే పై మొక్కుబడి మొక్కుకొన్నాను అని ఈ మొక్కుబడిని ఈ రోజు అనగా ది.11.03.22 ఉదయం9.30 నిమిషాలకు ముందుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పై మొక్కుబడిని పట్టణ బీజేపీ నాయకులతో వెళ్లి తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సత్తెనపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ధమ్మలాపాటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కట్టా శంకరరావు, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ పులిపాటి శ్రీరామమూర్తి ,శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు,శ్రీ కూరపాటి బసవయ్య మరియు బీజేపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు శ్రీ తాడువాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ కీ టి.వి డైరీని ఆవిష్కరించిన పి. గన్నవరం ఎం ఎల్ ఏ చిట్టిబాబు



తూర్పుగోదావరి( ప్రజా పాలన ప్రతినిధి) :అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పి. గన్నవరం శాసన సభ్యులు కొండేటి చిట్టిబాబు, పలువురు జెడ్పీటీసీ లు, ఎంపిపి లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ ల సమక్షంలో మాస్టర్ కీ టి.వి డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్నేహ సంస్థల చైర్మన్ కె.శివభాగ్యరావు సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత, సామాజిక వేత్త, స్నేహ పూర్వపు ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ఇంజనీర్ పొలమూరి ప్రసాదరావు స్నేహ సంస్థల విస్తృతసేవలు వివరించారు.బహుజనులకు సేవాలందించడంలో స్నేహ సంస్థలు ఎప్పుడూ ముందుంటాయన్నారు.

## కోసూరి కిడ్నీ, స్కిన్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో చర్మ వ్యాధుల మెగా వైద్య శిబిరం

నరసరావుపేట. మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి :కారంపూడి స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13వ తేదీన కోసూరి కిడ్నీ, స్కిన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా చర్మవ్యాధుల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ కోసూరి తరణి తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని చుట్టుపక్క ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చర్మ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ తరణి మాట్లాడుతూ వైద్య శిబిరం లో పేద ప్రజలందరికీ ఉచితంగా గా టెస్ట్ లు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈనెల 13వ తారీఖున ఆదివారం నాడు ఈ మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ నాయుడు వసంతరావు మరియు యం.సత్యనారాయణ ప్రారంభిస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోనీ వారి సమస్యలకు స్వస్తి పలకాలని ఆకాంక్షించారు.

## విద్యార్థుల క్రమశిక్షణ...భవితకు రక్షణ...



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి: విద్యార్థులు సమయు స్ఫూర్తితో వ్యవహరించి ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ఆడుగులు వేయాలని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీ.జి.సీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పేర్కొన్నారు.శుక్రవారం నాడు స్థానిక టౌన్ హై స్కూల్ నందు సాజీ'స్ కౌన్సెలింగ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పలు అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవాలన్న తపన,కష్టపడే మనస్తత్వం,లక్ష్యం చేరుకోవాలన్న పట్టుదల ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చున్నారు.విద్యార్థులకు జీవన నైపుణ్యాలు గూర్చి, సమాజములో నెలకొన్న పరిస్థితుల గూర్చి,కుటుంబ పరిస్థితులగూర్చి, శక్తి సామర్థ్యాలు మరియు బలహీనతలు ఏ విధంగా అధిగమించాలి గూర్చి,ఉన్నత చదువులపై అవగాహన,అభివృద్ధి లక్ష్యాలు కెరీర్ ప్రణాళిక రూపకల్పన మొదలగు అంశాల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు హైస్కూల్ దశలోనే పరిజ్ఞానం పెంపొందించుకుంటూ సరైన నిర్ణయాలు తీసుకునే విధంగా ఉపాధ్యాయులు దృష్టి సాధించాలన్నారు. విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.విద్యార్థులను నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్న సాజీ'స్ కౌన్సెలింగ్ సెంటర్ సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో జె.సూర్యవతి (సైకాలజిస్ట్) డాక్టర్ మల్లి భాస్కర రావు,బర్ల ఫౌండేషన్ సీతారత్నం నిర్భయ అసోసియేషన్ లక్ష్మి, కె.వి.వి.ఎస్ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు..

## కారంపూడి ఉప విద్యుత్ కేంద్రంలో విద్యుత్ అంతరాయం



కారంపూడి...మార్చ్11..ప్రజాపాలన... ప్రతినిధి... మండలం లోని స్థానిక ఉప విద్యుత్ కేంద్రంలో రెండో శనివారం పురస్కరించుకొని మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపి వేయడం జరుగుతుంది. రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ %వీ%. సైదా రావు తెలిపారు. అలాగే రైతులకి అందించాల్సిన త్రీ ఫ్లేస్ విద్యుత్తు రేపు తెల్లవారుజామున 4 గంటల నుంచి 10 గంటల వరకు అలాగే మిగతా కరెంట్ రాత్రి 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది. అంటూ తెలిపారు. ఈ సమయంలో 33/11 కెవి కారంపూడి విద్యుత్ ఉపకేంద్రం లో మరమ్మత్తులు మరియు గ్రామ ప్రాంతాలలో మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి గాను మండలంలోని కరెంట్ వినియోగదారులు మా విద్యుత్ శాఖ సహకరించాల్సిందిగా సైదారావు కోరారు.

## యాజమాన్య అణచివేత చర్యలు మమ్మలని అవేదనకి గురిచేస్తున్నాయి




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి 11: ఎన్ టి ఆర్ వెటర్నరీ కాలేజ్ విద్యార్థులు తమ నిరవధిక దీక్షలను విరమించాలని విద్యార్థులు పై యాజమాన్యం తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తుంది, మరియు విద్యార్థుల తల్లిదండ్రులుకు ఫోన్స్ చేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు .. మరియు 14-03-2022 తేదీ లోపు నిరవదిక దీక్షను ఆపకపోతే మీ హాస్టల్స్ మూసి వేస్తాం అని అంటున్నారు ఐనా మీరు వుంటే విద్యుత్ సరఫరా నిలుపు వేస్తాం అని చెబుతున్నారు విద్యార్థుల పై ఒత్తిడి తీసుకొస్తుంది అని, తమ న్యాయబద్ధమైన డిమాండ్స్ నెరవేర్చడంలో యూనివర్శిటీ నైతిక బాధ్యత వహించకపోగా ఇలాంటి అణచివేత చర్యలకు పాల్పడటం మమ్మలని తీవ్ర ఆవేదనకు గురిచేస్తుంది అని తెలియజేసారు, దీనికి నిరసనగా కాలేజ్ భవన్ పైకీ ఎక్కి నిరసనను తెలియజేశారు ఐతే మేము వెనక అడుగు వేయమని మా డిమాండ్ల అయినా ఆర్.ఎల్.యు ఉన్నతీకరణ, మరియు వెటర్నరీ డయాగ్నొస్టిక్ లేబరేటరీలో డాక్టర్ నియామకం కోసం అర్థిగా శాఖ ఆమోదం మరియు పశు సంచార వైద్యశాలలు శాశ్వత ప్రాతిపదికన వెటర్నరీ డాక్టర్ నియామకం మొదలగునవి ప్రభుత్వం దృష్టికి చేరే వరకు పోరాటం కొనసాగిస్తాం అని చెప్పటం జరిగింది.

## జి.ఎస్.ఎల్ దంత కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల దుస్తుల వితరణ



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి: జి.ఎస్.ఎల్ దంతకళాశాల ఎన్ఎన్ఎన్ యూనిట్ వలంటీర్లు దుస్తుల వితరణ కార్యక్రమం చేపట్టారు. సేవా కార్యక్రమాలలో భాగంగా స్థానిక పుష్కరఘాట్ వద్ద దుస్తుల వితరణ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణంరాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.పాత దుస్తులను దానం చేయండి, అవసరార్ధులలో ఆనందం నింపాలని నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో 300 మందికి దుస్తులను పంపిణీ చేశారు. ఉన్నత విద్యను అభ్యసించటంతో పాటు సామాజిక స్పృహను యువతలో పెంపొందించటానికి ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు అన్నివిధాల ప్రోత్సహిస్తున్న జి.ఎస్.ఎల్.కళాశాల యాజమాన్యాన్ని, జిఎస్ఎల్ దంతకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంటా సునీల్ ను సిడబ్ల్యూసి చైర్ పర్సన్ పేరిచర్ల సూర్యప్రభావతి ప్రశంసించారు.

## చర్చి నిర్మాణ పనులు పరిశీలన



పొన్నూరు మార్చ్11( ప్రజా పాలన ప్రతినిధి) :ఆంధ్ర ప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులతో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం లోని శలపాడు గ్రామంలో క్రీస్తు గలలియ చర్చి నిర్మాణం జరుగుతుంది. నిర్మాణ పనులను శుక్రవారం డైరెక్టర్ మనోరంజని పరిశీలించారు. అనంతరం డైరెక్టర్ మనోరంజని మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఆయా గ్రామాల్లో చర్చిలు నిర్మించుకో లేని సేవకులకు వాటి నిర్మాణాలు, మరమ్మతులు మౌలిక సదుపాయాల కోసం కార్పొరేషన్ ఆర్థిక సహాయం అందిస్తుందని ఆమె అన్నారు.చర్చిలు నిర్మించుకో దలచిన కాపరులు కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.గలలియ చర్చి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులతో పాటు సేవకులకు సూచించారు. ఆమె వెంట స్థానిక సంఘ కాపరి శ్యామ్ సన్, క్రిస్టియన్ నాయకులు మల్లెల రాజు ,బెల్లంకొండ డానియల్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### నేడు వైయస్సార్ సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పిట్టలవాని పాలెం(ప్రజాపాలన): వైఎస్సార్ సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు పిట్టలవానిపాలెం మూడు బొమ్మల సెంటర్ వద్ద వైఎస్సార్సీపీ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అధ్యక్షులు, వైసీపీ మండల కన్వీనర్ షేక్ బాజీ తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలోని నాయకులు ముందుగా తమ గ్రామంలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి సెంటర్ వద్దకు రావాలని కోరారు. సెంటర్లోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించి కేక్ కట్ చేస్తామని తెలిపారు.మండల వైసీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు అభిమానులు తప్పక పాల్గొనాలని షేక్ బాజీ కోరారు.

# బ్లేడ్... సారా... మహిళలను వేధించే బ్యాచ్లకు బిగ్ బాస్ ఎంపీ భరత్ రామ్

### మీడియా సమావేశంలో టీడీపీ నేతలు ఆరోపణ



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి: బ్లేడ్ బ్యాచ్లకు, సారా బ్యాచ్లకు, మహిళలను వేధించే బ్యాచ్లకు ఎం.పీ మార్గాని భరత్ రామ్ బిగ్ బాస్ గా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి మణేశ్వరరావు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, తెలుగు మహిళ రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి తురకల నిర్మల ఆరోపించారు. స్థానిక ది రాజమండ్రి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమ నాయకుడు ఆదిరెడ్డి వాసు నగరంలో జరుగుతున్న పనుల వల్ల ప్రజా ధనం దుర్వినియోగం అవుతోందని దానికి సమాధానం చెప్పాలని అడిగితే దానికి సంబంధం లేకుండా వైఎస్సార్సీపీ నాయకులు పాలిక శ్రీను, బర్రె కొండబాబు తదితరులు వ్యక్తిగత ఆరోపణలకు దిగడం సరికాదన్నారు. ఎంత సేపు అరిగిపోయిన రికార్డులా ఒకే స్టోరీ చెబుతున్నారని పేర్కొన్నారు. ఆదిరెడ్డి వాసు దగ్గర బ్లేడ్ బ్యాచ్ ఉందని అనడం రాజకీయ అవగాహన లోపమన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే బ్లేడ్ బ్యాచ్కు డాన్ నవ్వంటే నువ్వని ఒకరికి ఒకరు పదవులు ఇచ్చి పుచ్చుకుంటున్నారని, ఇదే విషయంపై గతంలో వచ్చిన వీడియోలు చూసుకుంటే సరిపోతుందని సూచించారు. వాసు దగ్గర బ్లేడ్ బ్యాచ్లు, గంజాయి బ్యాచ్ ఉన్నాయంటున్నారే అధికారంలో ఉన్నది వారేనని, పోలీసులను అప్రమత్తం చేసి వారి తోలు తీయించే కార్యక్రమం చేపట్టాలి కానీ గాజులు తొడుక్కునే మాటలు మానుకోవాలని సూచించారు. పాలిక శ్రీను రాజకీయ వ్యభిచారని, అతని అర్హతకు మించి శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని తెలుగుదేశం పార్టీ ఇచ్చిందన్నారు. మీడియా సమావేశంలో టీడీపీ రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యదర్శి మహబూబ్ ఖాన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ జానీ, మాజీ కార్పొరేటర్లు కడలి రామకృష్ణ, తంగెళ్ళ బాబీ, కప్పల వెలుగు కుమారి, టీడీపీ నాయకులు పితాని కుటుంబ రావు, మిస్కా జోగినాయుడు, పులి శ్రీనివాస్ రెడ్డి, మొల్లి చిన్ని యాదవ్, బషీర్, మజ్జి రామకృష్ణ, ధర్మరాజు యాదవ్, కేదారిశెట్టి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రి మహిళా డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చే మున్సిపల్ కాలనీ గ్రౌండ్ శుభ్రం



రాజమహేంద్రవరం సిటీ : ప్రజాపాలన ప్రతినిధి: రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. మొదటి యూనిట్ మరియు రెండవ యూనిట్ లచే నిర్వహించబడుతున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం రెండవ రోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం స్థానిక రాజమహేంద్రవరం మున్సిపల్ కాలనీ మూడు ఎకరాల గ్రౌండ్ ను శుభ్రపరచడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ బీ.సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను హాజరయ్యి గ్రౌండ్ ని ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు లతోపాటు శుభ్రం చేసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, మనం మన ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న చెత్తాచెదారాన్ని స్వచ్ఛభారత్ లో భాగంగా ఒక గంట పాటు వారానికి ఒకసారైనా శ్రమదానం చేసి శుభ్రం చేయాలని కోరారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ వారు డిగ్రీ కళాశాలల లో ఉన్న ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల సహాయంతో సమాజంలో ఈ విధమైన ప్రత్యేక శిబిరాలను పెట్టి ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సేవాభావం కలిగి ఉండేటట్లు చేయడం అభినందనీయమని అన్నారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టి.కె. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమం గురించి, క్లీన్ మరియు గ్రీన్ గురించి ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు విపులంగా వివరిస్తూ తమ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు విద్యార్థులు మునిసిపల్ గ్రౌండ్ ని శుభ్రపరచడం అభినందనీయమని చెబుతూ, ఈ విధమైన సేవా కార్యక్రమాలు విద్యార్థులు చేస్తే వారు రాబోయే కాలంలో ఉద్యోగంలో, వృత్తులలో చేరినా సమాజం పట్ల సేవా భావంతో పని చేస్తారని అన్నారు.ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మానవజాతి మంచి మనుగడతో ఉంటుందని తెలియజేస్తూ, పరిసరాల పరి శుభ్రత పై ప్రజల్లో చైతన్యం నెలకొల్పాలని కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను,విద్యార్థులను ఈ సందర్భంగా కోరినారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ పినిశెట్టి సుబ్బరాజు, మరియు సభ్యులు, కళాశాల అధ్యాపకులు సుజాత, సావిత్రి, కుసుమ కుమారి, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ సూపర్వైజర్ రామలింగారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ కె.ఎల్.ఎస్ ప్రసాద్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఒకటవ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లక్ష్మీ ప్రవీణ, రెండవ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.కె. ఎస్. ప్రసాద్ మరియు వీరస్వామి, వెంకట్, లోవరాజు, సురేష్, లక్ష్మి మరియు 200 మంది కళాశాల కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## రాజమండ్రి నేషనల్ హైవే రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు తీసుకోండి: ఎంపీ భరత్ రామ్



రాజమహేంద్రవరం సిటీ : ప్రజా పాలన ప్రతినిధి: రాజమండ్రి లాలాచెరువు జంక్షన్ నుండి మోరంపూడి జంక్షన్ వరకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా అధికారులతో డ్రైవ్ నిర్వహించిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాని భరత్ రామ్. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్పి లతా మాధురి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేంద్ర, రీజినల్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ రంగనాయకులు, ట్రాఫిక్ డి యస్ పి, సర్కిల్ ఇన్స్పెక్టర్స్, లా మరియు ఆర్డర్ పోలీస్ అధికారులు, రహదారుల శాఖ ఈఈ మధుసూదనరావు మరియు నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు. లాలాచెరువు జంక్షన్ వద్ద వున్న హైవే పరిస్థితులు, ట్రాఫిక్ నియంత్రించే విషయంలో, సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎంపీ భరత్. అక్కడ నుండి బయలుదేరి మోరంపూడి జంక్షన్ వద్దకు చేరుకొని అక్కడ పరిస్థితులు సమీక్షించారు.సెంట్రల్ లైటింగ్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, నగరంలో వచ్చిన తరువాత మితిమీరిన వేగం నియంత్రించే సైన్ బోర్డ్స్ ఏర్పాటు తొందరలో ఏర్పాటు చెయ్యాలని ఎంపీ భరత్ కోరారు.అలాగే మోరంపూడి జంక్షన్ వద్ద ఇటీవల మరణించిన వారి వీడియో ఫుటేజ్ చూసానని, తొందరలో మనం ట్రాఫిక్ నిభంధనలు పాటించకుండా త్వరగా ఇంటికి వెళ్లాలని లేదా ఆఫీస్ కి వెళ్లాలని తొందరలో చేసే తప్పు వల్ల ప్రాణాలు పోవడం కుటుంబం చెల్లచెదురు కావడం చూస్తున్నాము. కావున నగర ప్రజలు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణం చెయ్యాలని, నిబంధనలు పాటించండి ఇంటికి క్షేమముగా చేరండి అని ఎంపీ భరత్ కోరారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ఠ చర్యలు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: వేసవిలో ఎక్కడా తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు తెలిపారు. వాంబేకాలనీ ఇ ,ఎఫ్ ,జి బ్లాక్స్ నందు ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం పవర్ బోర్లు మరియు మంచినీటి సరఫరా పైప్ లైన్ పనులకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజరెడ్డితో కలిసి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తాగునీటి కోసం ఎక్కడా ప్రజలు వేచి ఉండే పరిస్థితి ఉండకూడదని.. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో భాగంగా పర్యటన సమయంలో ఈ ప్రాంతంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. సమస్య పరిష్కారానికై రూ. 26.36 లక్షల వ్యయంతో మంచినీటి పైపు లైన్ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నట్లు వివరించారు.లినగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ..లి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విజయవాడ నగరం అభివృద్ధిలో కొంత పుంతలు తొక్కుతోందని అన్నారు. రాబోవు రోజుల్లో నగరాన్ని మరింత ప్రగతి మార్గాన పయనించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. లిడిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి మాట్లాడుతూ..లి ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారి చొరవతో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రజా సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం లభిస్తోందన్నారు. చేసేది లేక ప్రతిపక్ష పార్టీ నేతలు దొంగ దీక్షలు, కొంగ జపాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు అలంపూర్ విజయలక్ష్మి, ఉమ్మడి రమాదేవి, స్థానిక కార్పొరేటర్ కంచి దుర్గ, ఈఈ శ్రీనివాస్, ఏఈ అరుణ్ కుమార్, నాయకులు అలంపూర్ విజయ్, భోగాది మురళి, బత్తుల దుర్గారావు, మురారి నాని, రేపాల కిరణ్, కొప్పుశెట్టి దుర్గారావు, పార్టీ శ్రేణులు, వీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి సంబరాలు...



రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతినిధి: అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల్లో బిజెపి కి పట్టం కట్టిన ఓటర్లు దీనికి ఆనందం వ్యక్తం చేస్తూ రాజమండ్రి రూరల్ మండలం బిజెపి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. స్థానిక మొరంపూడి సెంటర్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రజలకు మిఠాయిలు పంచి టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు రూరల్ మండల అధ్యక్షులు యానాపు ఏసు మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధర్మానికి నిజాయితీకి పట్టం కట్టిన ఓటర్ల విజయమని రాబోయే రోజుల్లో దేశమంతా కాశాయమయం కానుందని ఆంధ్ర రాష్ట్రంలో అవినీతి రహిత పాలనకు అభివృద్ధి ధ్యేయ సాధనకు రాష్ట్రంలో రైతులు,మేధావులు,విద్యావేత్తలు, బడుగు బలహీన వర్గాలు బిజెపి తో కలసి రావాలని పిలుపునిచ్చారు.దేశంలో అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్లో మరొక సారి యోగి కి అధికారం ఇవ్వడం ద్వారా దేశీయుల చిరకాల ఆకాంక్ష అయోధ్య రాముని కట్టడం సాకారం కానుందని దౌర్జన్య డాన్ మాఫియా పూర్తిగా నిర్మూలించబడుతుందని అభివృద్ధి ఫలాలను అందరికి అందించి ప్రజలు భాగస్వామ్యులుగా మారబోతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రొంగల గోపి శ్రీనివాస్ , వడ్డి మల్లికార్జున ప్రసాద్, కర్రి నాగిరెడ్డి , తను బుద్ధి సూర్య భాస్కర్, కోన సతీష్,ఎన్ వి బి ఎన్ ఆచారి, ధనాల రామలక్ష్మి, మల్లాడి సత్య వరప్రసాద్, డాక్టర్ మూర్తి, షేక్ సత్తార్ సాహెబ్ బ్, ముద్రగడ సూర్యచంద్ర మోహన్, విన్నకోట శ్రీనివాసరావు, పట్నాల నాగార్జున, సిద్ధాని వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## 13న దళిత వర్క్ షాప్



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: ఈ నెల 13 తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు రాజమహేంద్రవరం స్థానిక ఆనంద్ రీజెన్సీ పందిరి హాలు నందు జరిగే దళిత వర్క్ షాప్ అవగాహన సదస్సు ను జయప్రదం చేయవలసిందిగా కనికర్ల వెస్లీ పిలుపునిచ్చారు.ఈ సమావేశంనకు దళిత పెద్దలు సదస్సు ప్రారంభికులు శాసనమండలి చైర్మన్ కొయ్య మోషన్ రాజు,ముఖ్య అధితులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత,రాష్ట్ర మహిళా కమిషన్ వాసిరెడ్డి పద్మ ,ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ ఎం సతీష్ చంద్ర విచ్చేయుచున్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కనికర్ల వెస్లీ పిలుపు నిచ్చారు అని,దళిత వర్క్ షాప్ కమిటీ సభ్యురాలు పోసుపో నిరీక్షణ జేమ్స్ ఒక ప్రకటన లో ఆమె తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం



కారంపూడి..మార్చ్11..ప్రజాపాలన.. ప్రతినిధి....మండలం లోని పల్నాడు ఐమాక్స్ సినిమా హాల్ వద్ద ప్రభాస్ సినిమా రిలీజ్ సందర్భంగా ఫ్లెక్సీ కడుతూ విద్యుత్ షాక్కు గురై చనిపోయిన కోటేశ్వరరావు కుటుంబానికి మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి జడ్పిటిసి షేక్. షఫీ మట్టి ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అలాగే తమ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. వైయస్సార్ బీమా పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మృతిని భార్యకు వైయస్సార్ పెన్షన్ సాయం కూడా కల్పిస్తామని ఈ సందర్భంగా జడ్పిటిసి హామీ ఇచ్చారు. మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామావత్ ప్రమీల బాయ్ తేజ నాయక్, వైసీపీ నాయకుడు పాతూరు రామిరెడ్డి, చల్లా ప్రసాద్ నాలుగు ఎంపీటీసీ సభ్యుడు మేము లింగయ్య, ఎంపీటీసీ సభ్యులు షేక్ షరీఫ్, జొన్నలగడ్డ శ్రీను, షాజహాన్, పఠాన్, జానీ భాష, బ్యాటరీ భాష, మస్తాన్ జానీ, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనోధైర్యంతో ఇష్టపడి చదువుకుంటూ మంచి ఉన్నత స్థితికి రావాలి: డాక్టర్ తాడివలస దేవరాజు



చీరాల ప్రజాపాలన ప్రతినిధి : సమాజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నా,కుటుంబం ఆర్థికంగా నిలబడాలన్నా, మనోధైర్యంతో ఇష్టపడి చదువుకుంటూ మంచి ఉన్నత స్థితికి రావాలని డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు.వైఏ.మహిళ డిగ్రీ కళాశాలనందు ప్రిన్సిపల్ రమణమ్మ ఆధ్వర్యంలో, మాస్టర్ సైద్ సలవుధిన్ అధ్వర్యంలో జరుగుతున్న టైక్వాండో శిక్షణ శిబిరానికి, నాన్‌చాక్స్‌ను శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ తరఫున డాక్టర్ తాడివలస దేవరాజు అందజేశారు. ప్రిన్సిపల్ రమణమ్మ మాట్లాడుతూ,విద్యార్థులకు చదువుతో పాటు, మానసిక ధైర్యం కోసం గత ఆరు సంవత్సరాలుగా విద్యార్థులకు, టైక్వాండో శిక్షణను అందిస్తున్నామని, ఇందుకు అవసరమైన సహాయసహకారాలను, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల, లైన్స్ క్లబ్ ఆఫ్ చీరాల, హైమ హాస్పిటల్ డాక్టర్ సుబ్బారావు మరియు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ డాక్టర్ తాడివలస దేవరాజు లు అందిస్తున్నారని తెలిపారు. మాస్టర్ సలవుదిన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నలుగురు టైక్వాండో క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలకు ఎన్నిక అవుతున్నారని, నేషనల్ స్థాయిలో ఎంపిక అయ్యేవిధంగా తీర్చిదిద్దడము కోసం కృషి చేస్తున్నామని ,ఇందుకు సహకరించిన అటువంటి ప్రిన్సిపాల్ రమణ మ్మకు, డాక్టర్ హైమ సుబ్బారావుకి డాక్టర్ దేవరాజు లకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల టైక్వండో కోఆర్డి నేటర్ భాగ్యలక్ష్మి, విద్యార్థులు మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## డివి సుబ్బారావు కుటుంబ సభ్యులకు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది: మాజీశాసనసభ్యులు ఆమంచి



చీరాల,ప్రజాపాలన ప్రతినిధి : అనారోగ్యంతో మృతిచెందిన రామన్నపేట పంచాయతీ కొత్తనగర్‌లోని, కలియుగ సత్య హరిశ్చంద్రునిగా పేరుగాంచిన కీ.శే. డివి సుబ్బారావు, ద్వితీయకుమారుడు వెంకటసుబ్బయ్య చిత్రపటానికి, చీరాల వైఎస్సార్సీపీ ఇన్చార్జ్, మాజీశాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం జూనియర్ డివిసుబ్బారావుని, కుటుంబసభ్యులను పరామర్శించి, తన ప్రగాఢసాను భూతి తెలిపారు. ఎటువంటి ఇబ్బందివచ్చినా, తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.బృందావనకాలనీలో గురువారం రాత్రి సత్య హరిచంద్ర నాటకము ప్రేక్షకుల కోరిక మేరకు రాష్ట్ర స్థాయి నాటక కళాకారులు పాల్గొని ప్రదర్శించి, ప్రేక్షకులను ఆనందింప జేశారు. సత్యహరిశ్చంద్ర నాటకంలో కాటిసీను పాత్ర గురించి, తరతరాలనుండి నాటక కళారంగంలో రాణిస్తున్న డివి సుబ్బారావు కుటుంబ సభ్యులకు ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమంచి అన్నారు.ఈ మధ్య కాలంలో సత్య హరిశ్చంద్ర, శ్రీ రామాంజనేయ యుద్ధం తదితర నాటక ప్రదర్శనల ద్వారా,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ బహుమతులు, అవార్డులు పొందిన నాటక రంగ కళాకారులను, వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీఎమ్మెల్యే ఆమంచి,మర్యాదపూర్వకంగా సన్మానించారు. తన తండ్రి డివి.సుబ్బారావు జ్ఞాపకార్ధం, జూనియర్ డివి సుబ్బారావు ఆధ్వర్యంలో సుమారు 5500 మందికి అన్న సమారాధన కార్యక్రమం జరిగింది.ఈ నాటకాన్ని వీక్షించేందుకు ఇతర జిల్లాల నుండి కూడా నాటక రంగ అభిమానులు హాజరు కావటం విశేషం.

## జగనన్న భజన కోసమే బడ్జెట్ పెట్టినట్లుంది: బి జె పి బాపట్ల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులుఎం వి రమణారావు



చీరాల : జగనన్న భజన కోసమే బడ్జెట్ పెట్టినట్లుందని, రాష్ట్ర సంక్షేమాన్ని ప్రజాప్రయోజనాలను పట్టించుకున్న దాఖలాలులేవని,బి జె పి బాపట్ల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకట రమణారావు వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ జగనన్న స్తోత్రం చేయటానికి పెట్టినట్లు, చాలా పేలవంగా ఉందని, పోయిన సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు, ఈ బడ్జెట్‌కు తేడా ఏమీ లేదన్నారు. రాష్ట్ర ఆదాయవనరు ఏమైనా పెరిగింది అంటే, అది జీఎస్టి పెరుగుదల వల్ల వచ్చిన అమౌంట్,సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ వల్ల మాత్రమే. కానీ స్టేట్ ఎక్సైజ్ రాబడి మాత్రం పెరగటం గమనించాల్సినఅంశం అన్నారు. నవరత్నాల్లో ఒకటైన మద్యపాన నిషేధం, వచ్చే ఐదేళ్లలో రూపుమాపుతానని చెప్పి, దానికి తూట్లు పొడిచినందువలన స్టేట్ ఎక్సైజ్‌రాబడి పెంచుకున్నారని ఆరోపించారు.అప్పుల మీద అప్పులు చేస్తున్నారు కానీ అభివృద్ధి శూన్యం. రాష్ట్ర వాటా ఇవ్వనందువల్ల,సెంట్రల్ నుంచి వచ్చే గ్రాంట్స్ రానందున,ఒక్క రోడ్డు గాని ఒక్క ప్రాజెక్ట్ గాని కేంద్రం నుంచి రాలేదని, ఏ ఒక్క ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదన్నారు. ప్రకాశం జిల్లాకు ఎటువంటి నిధులు కేటాయించక పోవటం దారుణమన్నారు. ఈబడ్జెట్ నుండిజనం దృష్టి తప్పించడానికి, మంత్రి వర్గ విస్తరణ కార్యక్రమాన్ని తెర మీదకు తెచ్చినట్లుగా అనిపిస్తుందని పేర్కొన్నారు.

## పంచాయతీ సెక్రటరీ లు సమీక్ష సమావేశం

### యం పి డి ఓ రాధా కృష్ణా

బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :ఇంటి పన్నుల వసూళ్లలో బాపట్ల మండలం వెనుక బడి ఉన్నదని , పంచాయతీ సెక్రటరీ లు తప్పనిసరిగా నూరు శాతం వసూలు చేయాలని ఎంపీడీఓ రాధాకృష్ణ ఆదేశించారు. ఈ రోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం అమలులో సెక్రెటరీలు శ్రద్ధ చూపాలని, పెట్టీ వెండర్లు, మినీ హెటల్స్ లో డస్ట్ బిన్స్ వినియోగించేలాచూడాల్సిన అవసరం ఉందని అన్నారు.. సాలిడ్ వేస్ట్ షెడ్ లకు కరెంట్ సప్లై తప్పని సరిగా ఉండాలి అని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ ఓ పీ ఆర్ ఆర్డీ అలీషా బాబు, యండిఓ రాధా కృష్ణ, గ్రామా పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## గన్నవరం విమానాశ్రయంలో బోర్డ్ సలహా మండలి సమావేశం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి 11: సమావేశంలో పాల్గొన్న ఎంపీలు బాల శౌరి,కేశినేని నాని,ఎయిర్పోర్ట్ డైరెక్టర్ రామారావు,జాయింట్ కలెక్టర్ మాధవి లత,మరియు ఉన్నత అధికారులు పాల్గొన్నారు ఎంపీ కేశినేని నాని మీడియాతో మాట్లాడుతూ కమిటీ మీటింగు చాలా రోజుల తర్వాత ఈరోజు జరిగింది ఆల్మోస్ట్ రెండోసారి నేను ఎంపీ అయిన తర్వాత 2019 ఎలక్షన్ తరువాత రెండు సారి మీటింగ్ జరిగింది ఈ గన్నవరం ఎయిర్పోర్ట్ బ్రిటిష్ వాళ్ళు కట్టిన ఎయిర్పోర్ట్ అప్పటి నుండి 2014 చంద్రబాబు సీఎం అయింతవరకు ఈ ఎయిర్పోర్ట్ కంకిపాడు బస్టాండ్ ,గన్నవరం బస్టాండ్ కంటే కూడా అధ్వానంగా ఉండేది మాజీ విమానాల శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు దాదాపు 700 ఎకరాలు, మూడు వేల కోట్ల రూపాయలు విలువచేసే ల్యాండు చంద్రబాబు నాయుడు తీసుకున్నారు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కోసం 1000 కోట్ల రూపాయలు చంద్రబాబు నాయుడు,అశోక్ గజపతిరాజు అప్పటి ఎన్ డీ ఏ ప్రభుత్వం లో తీసుకోచం 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ 1250 ఎకరాల్లో ఓల్డ్ క్లాస్ అమ్మినిటీస్ తో బిగ్గెస్ట్ ప్లేన్ ఇన్ థిస్ వరల్డ్ ఫెసిలిటీస్ తో అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు, ఏవియేషన్ మినిస్టర్ గజపతి రాజు కొత్త టెర్మినల్ కి శంకుస్థాపన చేశారు అప్పటికి 1000 కోట్ల రూపాయలు నిధులు ఉంది ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం 700 ఎకరాల కి ల్యాండ్ యజమానులకు యనివిటి ఇవ్వకుండా ల్యాండ్ పోలింగ్ లో ల్యాండ్ ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురి చేశారు టోటల్ గా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్ల ల మళ్లీ ఎయిర్ పోర్ట్ అధ్వనఉ స్థితికి వెళ్ళింది 1250 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ఎయిర్ పోర్టు గా తీర్చిదిద్దడానికి ఆల్రెడీ 1000 కోట్లు ఉన్నాయి బొంబాయి ఏర్పాటు కూడా 1250 ఎకరాల్లోనే ఉంటుంది కానీ గంటకి దాదాపు 50 ల్యాండింగ్, టేక్ఆఫ్స్ జరుగుతుంటే అంతటి ఫెసిలిటీస్ మీకు ఇస్తుంటే ఎందుకు ముందుకు తీసుకెలేకపోతున్నారు అని రాష్ట్ర ప్రభుత్వని ప్రశ్నించారు పూర్తిగా గన్నవరం ఎయిర్పోర్ట్ అభివృద్ధి చేయటంలో జగన్ సర్కార్ విఫలమైందని ఆరోపించారు.

## ముస్లిం మైనారిటీలకు నమ్మక ద్రోహం చేసిన వైసీపీ ప్రభుత్వం

### బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వేగేశన నరేంద్రవర్మ



పిట్టలవానిపాలెం – ప్రజాపాలన : ముస్లిం మైనారిటీలకు వైసిపి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వేగేశన నరేంద్రవర్మ ఆరోపించారు.ఈ విషయమై శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పిట్టలవానిపాలెం తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి ప్రభుత్వం ముస్లింలను చిన్నచూపు చూస్తోందన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో పేద ముస్లింలకు ఇచ్చినటువంటి దుల్హన్ పథకాన్ని రద్దుచేయడం బాధాకరమాన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వం హయాములో పేద ముస్లింలకు పెళ్ళి కానుక కింద దుల్హన్ అనే పథకం ద్వారా ప్రభుత్వం రూ.50,000 వేల రూపాయలు పెళ్ళికానునగా పెళ్ళి రోజే అందించడం జరిగిందని గుర్తు చేశారు.ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల వాగ్దానంలో భాగంగా ప్రతి పేద ముస్లిం యువతుల వివాహానికి లక్ష రూపాయలు అందజేస్తాను అని హామీ ఇచ్చినారని కానీ ప్రస్తుతం ఇచ్చిన వాగ్దానాన్ని నేరవేర్చకుండా ముస్లిం మైనారిటీలను నమ్మించ్చి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక ఇబ్బందులు కారణంగా వివాహం కాని ఎంతో మంది ముస్లిం యువతులు ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారన్నారని చెప్పారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎండి అబ్జల్,బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు ఎండి ఖాసిం,మండల టీడీపీ కన్వీనర్ సామరాజు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముస్లిం ప్రజలు, ముస్లిం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటిని తలపిస్తున్న పసుమర్రు చెరువు...



చిలకలూరిపేట : (ప్రజా పాలన) మండలం లోని పంచాయతీ పసుమర్రు లో 2000లకి పైగా నీవాస గృహాలు సుమారు 12,000 మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. సుమారు 8 లక్షలు పైగా పన్నులు చెల్లిస్తున్న అభివృద్ధి అటకెక్కింది ప్రజలు తాగటానికి గుక్కెడు నీరు లేకపోవడంతో నిత్యం మంచి నీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. 42 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మంచినీటి చెరువు డ్రైనేజ్ కాలవను తలపిస్తుంది. గత తెలుగుదేశం పార్టీ హయాంలో పసుమర్రు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ ని మరియు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుని శాశ్వత మంచినీటి పరిష్కారం కోరగా రూ.6 కోట్ల రూపాయలు సాగర్ నుండి మంచి నీటి పైప్ లైన్ మంజూరు చేయటం 70శాతం పనులు పూర్తి చేసుకోవడం జరిగింది. ఆ తర్వాత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం రావటంతో దశాబ్దాల పసుమర్రు ప్రజల కల మంచి నీటి పైప్ లైన్ అటకెక్కింది. ఒక్క ఛాన్స్ అంటూ గెలిచిన 15,16వ వార్డ్ వైస్సార్సీపీ కౌన్సెలర్స్ పదవలను అనుభవిస్తున్నారు తప్ప. నీటి సమస్య గురించి మాట్లాడటమే మర్చిపోయారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ బాగా పనిచేస్తుంది: మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి



గుంటూరు. మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి : రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ కృష్ణా జిల్లా అధ్యక్షుడు బెతు రామ మోహనరావు ఆధ్వర్యంలో గుడ్ సమారిటైన్ పొస్టర్ ను మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి తమ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర వ్యాప్తంగా రీజినల్ కమీటీ లు ఉన్న రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ బాగా పనిచేస్తుంది అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచనల ప్రకారం ఈ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడానికి యన్. జి. ఓ లు భాగస్వామ్యం కావాలి అని కోరిన మీదట కృష్ణా జిల్లా రహదారి భద్రతా కమీటీలో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ కృష్ణా జిల్లా అధ్యక్షులు బెతూ రామమోహనారావు ని సభ్యునిగా తీసుకోవడం జరిగింది అని,వీరు తమ కమిటీ ద్వార ప్రజల్లో అవగాహన కలిపించటానికి ఈరోజు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సహాయం చేయండి ఐదువేల రూపాయలు నగదు బహుమతి పొందండి అనే అంశం తో కూడిన "గుడ్ సమారిటైన్"పొస్టర్ నా చేతులు మీదుగా ఆవిష్కరణ చేసుకోవడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ కృష్ణా జిల్లా అధ్యక్షులు బెతు రామమోహనారావు మాట్లాడుతూ ఒక మహిళ చే నిర్వహింపబడే "రోడ్డు సేఫ్టీ- యన్. జి. ఓ" సంస్థ ని గుర్తించి మా సంస్థ తరుపున కృష్ణా జిల్లా రహదారి భద్రతా కమీటీ లో సభ్యుడు గా అవకాశం ఇచ్చిన మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు మరియూ చైర్మన్ కృష్ణా జిల్లా రహదారి భద్రతా కమిటీ వల్లభనేని బాలశౌరి కి ధన్యవాదాలు అని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కలిపిస్తాము అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ జిల్లా కమిటీ కల్లి పరమశివ తదితరులు పాల్గొన్నారు.

## సత్తా మట్కా గ్యాంబ్లింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు



పొన్నూరు మార్చ్ 11(ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణం పరిసర ప్రాంతాల గ్రామాల్లో నిషేధిత సత్తా మట్కా వంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పొన్నూరు సెబ్ సీఐ వెంకటరమణ హెచ్చరించారు. శుక్రవారం ఆమె కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన పేకాట సత్తా మట్కా,గ్యాంబ్లింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అలాగే అక్రమంగా మద్యం రవాణా విక్రయాలు సాగిస్తే కఠినంగా వ్యవహరి స్తామన్నారు. ఎవరైనా పై చర్యలకు పాల్పడితే అలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు సమాచారం ఇచ్చేవారు 6 3 0 0 4 4 3 9 6 7 నెంబర్ పై సంప్రదించాలన్నారు.

## ఇసుక లారీ పట్టివేత



పొన్నూరు మార్చ్11( ప్రజా పాలన ప్రతినిధి) :రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిబంధనలు మించి ఇసుకను తీసుకు వెళుతున్న లారీని పొన్నూరు ఎస్ఈబి అధికారులు శుక్రవారం తెల్లవారుజామున కటేంపూడి అడ్డరోడ్డు దగ్గర పట్టుకున్నారు. లారీ యజమానికి 16 వేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్ ఈ బి బిఅధికారులు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి అధిక లోడు ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## విజ్ఞాన్ విద్యార్థినికి బంగారు పతకాలు




గుంటూరు. మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి : జెఎన్‌టీయు కాకినాడ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో తమ కళాశాలలో 2016-20 బ్యాచ్ ఈఈఈ విభాగానికి చెందిన ఎకసిరి హిమజకు రెండు బంగారు పతకాలు లభించినట్లు విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి.రాధిక వెల్లడించారు. 2016-20 పట్టభద్రురాలైన హిమజా 9.57సీజీపీఏ మార్కులతో..జెఎన్‌టీయూ కాకినాడ యూనివర్శిటీ పరిధిలోని కళాశాలలు అన్నింటిలో ఈఈఈ విభాగపు తరుపున నిలిచినందున ఒక బంగారు పతకం అందించినట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు. అలాగే జెఎన్‌టీయూ పరిధిలోని కళాశాలల్లో అన్ని విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిగా హిమజను గుర్తించి.. మరో స్వర్ణ పతకాన్ని ప్రధానం చేసినట్లు తెలిపారు. జేఎన్‌టీయూ కాకినాడ ఉపకులపతి బి.వి.ఆర్ ప్రసాద్ రాజు చేతుల మీదుగా స్నాతకోత్సవంలో అందించినట్లు ఆమె హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినికి విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య, వైస్‌చైర్మన్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఈఈఈ వ్యిభాగాధిపతి లక్ష్మీ శిరీష అభినందనలు తెలిపారు.

## ఇది పేదలకు అనుకూలమైన బడ్జెట్: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ (రూ.2,56,256.56 కోట్లు) పూర్తిగా పేదలు, రైతన్నలకు అనుకూలమైన బడ్జెట్ అని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సమాజంలో అన్నివర్గాల ప్రయోజనాలను పరిరక్షించే విధంగా బడ్జెట్ ఉందని అభిప్రాయపడ్డారు. ఇది సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో నడిపించిన బడ్జెట్ అని అభివర్ణించారు. పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలన్న జగనన్న ఆశయం, లక్ష్యాలను ఈ బడ్జెట్ పతిష్టపరిచేదిలా ఉందని తెలిపారు. ప్రతి ఇంట్లో సంక్షేమం, ప్రతి ముఖంలో సంతోషం ఉండేలా రాష్ట్ర బడ్జెట్ రూపొందించారని మల్లాది విష్ణు అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం ఆర్థిక రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని గుర్తుచేశారు. కానీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంపద సృష్టించాలని సృష్టించిన సంపదను పేదలకు పంచాలనే ఆర్థిక సిద్ధాంతానికి కట్టుబడి పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజల తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మార్గనిర్దేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టారని మరోసారి పునరుద్ఘాటించారు.

## ఈనెల 20వ తేదీన 11వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం: మున్సిపల్ చైర్మన్



చిలకలూరిపేట: (ప్రజా పాలన)పట్టణం 11వ వార్డు క్రీస్తు కాలనీ నందు మురుగు కాలువలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నందువలన ఈ కాలనీ ఈనెల20 వ తేదీన నుంచి పనులను మొదలు పెడతామణి మునిసిపల్ చైర్మన్ షేక్.రఫాని శుక్రవారం అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యాడ్ చైర్మన్ ఎమ్.విశ్వనాథం, మార్కెట్ డైరెక్టర్ ఖాయిమ్ ,పిఎస్ సిఎస్ చైర్మన్ టీ.బ్రహ్మ స్వాములు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ బీ. చిన్న .15వ ఆర్థిక సంఘం నెంబర్ కోటానాయక్ , 11వ వార్డు ఇన్చార్జి అఖిల్ రెడ్డి , మున్సిపల్ ఏఈ ఖాసిం,తోపాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభించిన యంపి, కలెక్టర్ మరియు ఎస్పీ



ఒంగోలు : ఏపీ స్టేట్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్-2022 పోటీలు ప్రకాశంజిల్లాలో నిర్వహించడం గర్వకారణమని, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్.పి.మలికగర్గ్ లు అన్నారు. ప్రకాశంజిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,శుక్రవారం ఒంగోలు హైదరిక్లబ్‌లో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలను జిల్లా కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్.పి.మలికగర్గ్ టెన్నిస్ బ్యాట్ చేతపట్టి, కొంతసేపు పోటీలో పాల్గొని, క్రీడాకారులను ప్రోత్సహించారు.జిల్లాలో ఇలాంటి పోటీలు,టోర్నమెంట్స్ ద్వారా మరింతమంది క్రీడాకారులు ఎదిగే అవకాశం ఉందన్నారు.క్రీడలతో ఆరోగ్యం ఎంతోమెరుగుపడుతుందని,ఎన్నోరోగాలను దూరం చేస్తుందన్నారు. క్రీడల వలన శారీరికంగా ధృడంగా ఉండటమేకాకుండా, మానసికఒత్తిడి, అధికరక్తపోటు, షుగర్, ఒబెసిటీ వంటి వ్యాధులను నిరోధించవచ్చని, కోవిడ్‌వైరస్‌ను కూడా సమర్థ వంతంగా ఎదుర్కొనవచ్చని అన్నారు. కావున ప్రతిఒక్కరూ తరచూ వ్యాయామంచేయాలని, ఏదో ఒకక్రీడను ఎంచుకొని ఆడుతూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హైదరిక్లబ్ సభ్యులు టెన్నిస్‌టోర్నమింట్ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.



## అమ్మదొంగా .. నీలో ఈ యాంగిల్ కూడా ఉందా!




తెలుగులో ముందువరుసలో ఉన్న గేయరచయితలలో అనంత శ్రీరామ్ కనిపిస్తాడు. ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి నేరుగా ఇండస్ట్రీకి వచ్చిన కుర్రాడు తను. ఒక వైపున సిరివెన్నెల సీతారామశాస్త్రి .. మరో వైపున చంద్రబోస్ తమ కలాన్ని పరుగులు తీయిస్తున్న సమయంలో అనంత శ్రీరామ్ ఎంట్రీ ఇచ్చాడు. సాధారణంగా ఇంగ్లిష్ మీడియం చదువులు .. ఇంజనీరింగ్ కుర్రాళ్లు అంటే సహజంగానే కాస్త తెలుగు మీద పట్టు తక్కువగా ఉంటుంది. కానీ అనంత శ్రీరామ్ ఒక వేదిక మీద తన మాటల్లో ఒక్క ఆంగ్ల పదం కూడా దొర్లకుండా మాట్లాడి అందరినీ ఆశ్చర్యపరిచాడు. కుర్రాడిలో తెలుగు పాళ్లు చాలా ఎక్కువే అనుకునేలా చేశాడు. అనంత శ్రీరామ్ మంచి భావావేశం ఉన్న యువకుడు. ప్రేమ పాటలను చాలా తేలికైన పదాలతో .. లోతైన అర్థాలతో రాయడం ఆయన ప్రత్యేకత. ఇప్పటి పాటల్లో సాహిత్యం పెద్దగా కనిపించడం లేదండీ .. అన్నీ పొడిపొడిగా అక్షరాలు పేర్చేయడం తప్ప అనుకునేవారికీ అనంత శ్రీరామ్ పాటల్లో మనసుకు పట్టుకునే పదాలు .. హృదయాన్ని తాకే భావాలు కనిపిస్తాయి. ఇండస్ట్రీకి వచ్చిన చాలా తక్కువ సమయంలోనే ఆయన తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు. స్టార్ హీరోలు సైతం అనంత శ్రీరామ్ తో పాటలు రాయిస్తే బాగుంటుందని సిఫార్స్ చేసే స్థాయికి చేరుకున్నాడు. చాలా చిన్న వయసులోనే ఎంట్రీ ఇచ్చిన అనంత శ్రీరామ్ కలం నుంచి ఇప్పటికే వందల పాటలు వచ్చాయి. అనంత శ్రీరామ్ మంచి పాటకారి .. మాటకారి అనే విషయం అందరికీ తెలిసిందే. అయితే తాజాగా తనలో ఒక ఆటకారి కూడా ఉన్నాడనే విషయాన్ని ఆయన బయటపెట్టాడు. జీ టీవీవారు 'సరిగమప' అనే ఒక మ్యూజికల్ షోకి అనంత శ్రీరామ్ జడ్జిగా వ్యవహరిస్తున్నాడు. ఆ షో ఆనవాయితీ ప్రకారం ఒక డాన్స్ తో ఆయన ఎంట్రీ ఇచ్చాడు. రాముడు మంచి బాలుడులా కనిపించే ఆయన ఎంట్రీ చాలా డీసెంట్ గా ఉంటుందనే అంతా అనుకున్నారు. కానీ అనంత శ్రీరామ్ అందరి అంచనాలను తారుమారు చేసి పారేశాడు. ఒక్కసారిగా తన కాళ్లకు .. చేతులకు పని చెబుతూ స్టేజ్ పై బొంగరంలా తిరిగిపోయాడు. నిజానికి ఆయన చేసిన ఫీట్ చాలా కష్టమైంది కూడా. అయితే ఈ షో కోసం అది ఆయన నేర్చుకున్నది కాదు. ఆల్రెడీ ఆయనకి ఇందులో మంచి ప్రావీణ్యం ఉన్నట్టుగానే కనిపించింది. ఇంజనీరింగ్ కాలేజ్ లో ఉన్నప్పుడే ఆయన ఇందులో ప్రవేశాన్ని సంపాదించి ఉంటాడు. ఇంతకాలంగా తనలో నిద్రాణంగా ఉన్న ఈ టాలెంట్ ను ఈ షో ఒక్కసారిగా తట్టిలేపింది. ఈ ప్రోగ్రామ్ కి సంబంధించిన ప్రోమో చూసిన వాళ్లంతా 'అమ్మ అనంత శ్రీరామా .. ! నీలో ఇంత బీభత్సమైన యాంగిల్ కూడా ఉందా? అంటూ షాక్ అవుతున్నారు.

## ఆర్ఆర్ఆర్ కోసం ఎవరు ఎంత రెమ్యునరేషన్ తీసుకున్నారంటే?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్, జూనియర్ ఎన్టీఆర్‌లు హీరోలుగా, టాలీవుడ్ దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం "ఆర్ఆర్ఆర్". కరోనా కారణంగా ఇప్పటికే పలుమార్లు వాయిదాపడుతూ వస్తున్న ఈ చిత్రం మార్చి 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. అయితే రిలీజ్ దగ్గరపడుతుండడంతో ఈ సినిమా కోసం ఎవరెవరు ఎంతెంత రెమ్యునరేషన్ తీసుకున్నారో అనే విషయం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాలో కొమురం భీమ్ పాత్రలో నటించిన ఎన్టీఆర్, అల్లూరి సీతారామరాజు పాత్రలో నటించిన రామ్ చరణ్ ఇద్దరు చెరో 45 కోట్ల చొప్పున రెమ్యునరేషన్‌గా తీసుకున్నారని, ఈ మూవీలో కీలక పాత్రలో నటించిన బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగణ్ 25 కోట్ల రూపాయలు, అలియాభట్ 9 కోట్ల రూపాయలు తీసుకున్నట్టు తెలుస్తుంది. ఇక దర్శకుడు రాజమౌళి ఈ సినిమాకు గాను తనకు, తన కుటుంబ సభ్యులకు ప్యాకేజీ తీసుకోవడంతో పాటు లాభాల్లో 30 శాతం వాటా తీసుకోబోతున్నాడట. మరోవైపు శ్రియ శరన్, సముద్రఖని కూడా భారీగానే రెమ్యునరేషన్ ఇచ్చారని, వీరితో పాటు మ్యూజిక్ డైరెక్టర్, ఫైట్ మాస్టర్, కెమెరా, మేకప్ లాంటి విభాగాలకు కూడా బాగానే ముట్టచెప్పినట్టు తెలుస్తుంది.

## పూజాపై నోరు మెదపలేదేమి డార్లింగ్?



ప్రేరణతో విక్రమాదిత్య లవ్ స్టోరీ ఎలా ఉండనుందో ఆడియెన్ రాధేశ్యామ్ లో చూడబోతున్నారు. నిన్నటి సాయంత్రం ప్రివ్యూలతో ప్రపంచవ్యాప్తంగా రాధేశ్యామ్ సందడి స్టార్ట్ కాగా.. నేటి ఉదయం నుంచి షోలు పడుతున్నాయి. సినిమా ఎలా ఉందో తెలియాలంటే.. మధ్యాహ్నానికి తుపాకీలో రివ్యూ చదివేయొచ్చు. అదంతా సరే కానీ.. ఇప్పటికీ ప్రభాస్ డార్లింగ్ ఇంటర్వ్యూలతో తన సినిమాని ప్రచారం చేస్తూనే ఉన్నారు. అయితే ఈ ప్రచారంలో మాత్రం ఎక్కడా పూజా గురించి ప్రభాస్ ప్రస్థావించడం లేదు. అంతా కామ్ గా ఇతర విషయాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టడం ఆశ్చర్యపరుస్తోంది. తాజాగా రాజమౌళితో ఇంటర్వ్యూలోనూ ప్రభాస్ ఇలానే చేశారు. ప్రస్తుతం టాలీవుడ్ లో నంబర్ వన్ హీరోయిన్ గా వెలిగిపోతున్న ట్యాలెంటెడ్ పూజా గురించి ఎక్కడా హైలైట్ చేయలేదు. రాధే శ్యామ్ ని ప్రమోట్ చేయడానికి రాజమౌళి ప్రభాస్ తో చేసిన స్పెషల్ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో పూజా హెగ్డేపై ఏదైనా చెబుతాడేమోనని అంతా భావించినా కానీ అది జరగలేదు. దీంతో ప్రేరణతో విక్రమాదిత్యునికి ఎక్కడ పొసగలేదు! అన్న గుసగుస మరోసారి మొదలైంది. నాయకానాయికల మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉందని.. లవ్ స్టోరీని చిత్రీకరించిన విధానం చాలా అద్భుతంగా ఉందని రాజమౌళి ప్రశంసించినందుకు ప్రభాస్ సంతోషించినా కానీ ప్రేరణ ప్రస్థావన మాత్రం అస్సలు తేలేదు. పైగా దర్శకుడు రాధా కృష్ణ పనితనం బావుందని కితాబిచ్చాడు. పూజా హెగ్డే గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం ఆశ్చర్యపరిచింది. అంటే కావాలనే డార్లింగ్ ఇలా చేస్తున్నాడా? అన్న సందేహం వ్యక్తమైంది. ఈ చిట్ చాట్ లో ఎక్కువగా ఇతర విషయాలపైనే డార్లింగ్ ఎక్కువ ఫోకస్ చేశారు. చివరికి కంగనా రనౌత్ తో జ్యోతిష్య అనుభవం మొదలు మగధీర గురించి.. రాజమౌళి పాతాల గురించి మాట్లాడారు తప్ప పూజా గురించి ప్రస్థావించలేదు. ఇక రాధేశ్యామ్ వరకూ వస్తే రాధాకృష్ణ గురించి పొగిడాడు. యువి సంస్థను ఆకాశానికెత్తేశాడు కానీ పూజానే ఎందుకని డార్లింగ్ లైట్ తీస్కున్నాడో అర్థం కానిది. ఇటీవల ప్రమోషనల్ ఈవెంట్లో ప్రభాస్ చెంతనే కూచున్నా ఇద్దరి మధ్యా ఏమంత కెమిస్ట్రీ కనిపించడం లేదని అంతా భావించారు. ఇప్పుడు మళ్లీ ప్రూఫ్ దొరికింది. అప్పట్లోనే పూజాతో ప్రభాస్ కి గుస్సా నడుస్తోందన్న ప్రచారం సాగినా మధ్యలో పూజా ప్రమోషన్ కి రావడంతో అంతా సద్దుమణిగిందనే భావించారు. కానీ ఇప్పుడు మరోసారి ఇలా డౌట్ రాజేసారు డార్లింగ్.

ఆ పాటలో ప్రేరణతో కెమిస్ట్రీ అదుర్స్

బయట ఎలా ఉన్నా కానీ డార్లింగ్ కి పూజాతో ఆ సాంగ్ లో కెమిస్ట్రీ అదుర్స్ అన్న కితాబు అందుతోంది. రాధే శ్యామ్ పాట మెయిన్ ఇష్క్ మే హూన్ ఆద్యంతం రక్తి కట్టిస్తోంది. ముఖ్యంగా ప్రభాస్ – పూజా హెగ్డేల ప్రణయ భూకంపానికి కారణమేంటో కనుగొనాలి అనిపించేంతటి ఉత్కంఠను ఈ పాటలో ఆవిష్కరించారు. విడుదలకు ముందు మెయిన్ ఇష్క్ మే హూన్ అనే కొత్త పాట విడుదల కాగా వైరల్ గా దూసుకెళుతోంది. ఈ మ్యూజికల్ వీడియోలో ప్రభాస్ – పూజా హెగ్డే పాత్రలు ఆద్యంతం రక్తి కట్టించాయి. విక్రమాదిత్య–ప్రేరణల ప్రేమకథ ఈ పాటను చూశాక ఎంతో ఆసక్తిని పెంచింది. ప్రేమ వికాసంతో మొదలై చివరికి విధ్వంసానికి దారి తీస్తుంది.. అయితే దీనిని ముందే గ్రహిస్తాడు విక్రమాదిత్య. విక్రమాదిత్య చెప్పినట్లుగా భూకంపం లాంటి విపత్తే సంభవిస్తుందని అర్థమవుతోంది. హస్త సాముద్రిక నిపుణుడిగా ప్రభాస్ మరో లెవల్ నటన ప్రదర్శిస్తే అతడి ప్రేమికురాలిగా పూజా ఎంతో అందంగా ఒదిగిపోయింది. మూవీ ఎలా ఉందో సమీక్ష కోసం తుపాకీని అనుసరించండి.

## పవన్ "భవదీయుడు భగత్ సింగ్" పై లేటెస్ట్ బజ్.!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లేటెస్ట్ సినిమా "భీమ్లా నాయక్" ఇప్పుడు థియేటర్స్ లో మూడో వారం లోకి ఎంటర్ అయ్యి మంచి రన్ తోనే వెళుతుంది. ఇక ఈ సినిమా రిలీజ్ అయ్యిన తర్వాత పవన్ మరో రీమేక్ టేకప్ చేస్తారని టాక్ ఉంది కానీ దానికి ముందు ఆల్రెడీ కమిట్ అయ్యిన సినిమాలపై లేటెస్ట్ బజ్ తెలుస్తుంది. వాటిలో తన బ్లాక్ బస్టర్ దర్శకుడు హరీష్ శంకర్ తో ప్లాన్ చేసిన సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రం "భవదీయుడు భగత్ సింగ్" ఒకటి. వీరి కాంబో నుంచి అనౌన్స్ చేసిన రెండో సినిమా కావడంతో దీనిపై ఒక్కసారిగా భారీ హైప్ స్టార్ట్ అయ్యింది. మరి ఈ సినిమాపై నే లేటెస్ట్ గా ఇంట్రెస్టింగ్ టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాలో పవన్ ఒక ప్రొఫెసర్ గా కనిపిస్తారని ఇది వరకే టాక్ ఉండగా ఇపుడు అది దాదాపు నిజమే అని తెలుస్తుంది. మరి దీనిపై అధికారిక సమాచారం రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అదివ్వనుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించనున్నారు.




## అందాల అనూ ఎన్నాళ్లని ఇంకా ఫాంటసీలో?



అందానికి అందం .. ప్రతిభ ఉండీ అవకాశాలు అందుకోవడంలో తడబడుతుంటారు కొందరు నాయికలు. ప్రతిభ తో మెప్పించినా రేసులో వెనకబడిన మల్లూబ్యూటీ అను ఇమ్మాన్యుయేల్. నా పేరు సూర్య- అజ్ఞాతవాసి చిత్రాలు ఆశించిన విజయాల్ని ఇవ్వకపోవడంతో తీవ్ర నిరాశకు గురైంది. ఆ తర్వాత కొంత గ్యాప్ తీసుకుని ఇప్పుడు తిరిగి యువహీరోల సరసన నటిస్తోంది. ఇటీవల వరుస షూటింగులతో బిజీగా ఉందని కబురందినా కానీ ఇవన్నీ విడుదలకు దూరంగానే ఉన్నాయి. ఇతర నాయికల మాదిరిగానే అనూ గ్లామర్ ఎలివేషన్ తో ఇన్ స్టా ఫోటోషూట్లు వేడెక్కిస్తున్నాయి. తనలో దాగి ఉన్న హీట్ ని బయటి జనంపైకి తీస్తోంది. నిరంతరం అల్ట్రా మోడ్రన్ లుక్ తో కవ్వించేస్తోంది. తొలి నుంచి స్వదేశి సంస్కృతికి దూరంగా గల్ఫ్ లో పెరిగిన అనూ.. తరుచూ మోడ్రన్ అవతార్ లో కనిపించడానికి ఇష్టపడుతుంది. ఇక సినిమాల్లో దోరదోర అందాల్ని ఆరబోయడం తనకు కొత్త కాదు కానీ.. ఫోటోషూట్లలో మాత్రం మరీ అంతగా హద్దు మీరలేదు. కానీ అనూలో ఏదో తెలియని మార్పు కనిపిస్తోంది. మునుపటితో పోలిస్తే కాస్త హాట్ కంటెంట్ పై ఫోకస్ చేసింది. తనలోని అన్నర్ అందాలను అనూ ఆవిష్కరిస్తోంది. తాజాగా అనూ షేర్ చేసిన ఫోటో ఎంతో క్యూట్ గా లవ్ లీగా ఆకట్టుకుంటోంది. క్యాజువల్ వేర్ అయినా పొట్టి ఫ్లోరల్ పరికిణీ తరహాలో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా దూసుకెళుతోంది. కెరీర్ విషయానికి వస్తే... ఆర్.ఎక్స్ 100 ఫేమ్ అజయ్ భూపతి తెరకెక్కించిన మహా సముద్రంలో నటించింది. కానీ రిజల్ట్ మరోసారి తీవ్రంగా నిరాశపరిచింది. అలాగే అంతకుముందు అల్లుడు అదుర్స్ తోనూ ఫ్లాప్ అందుకున్న సంగతి తెలిసిందే. కెరీర్ ఆరంభంలోనే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన ఛాన్స్ అందుకున్నా ఏవీ కలిసి రాలేదు. ఇంకా బన్ని- నాగతన్య- గోపీ చంద్ సరసన నటించింది. అవన్నీ పెద్ద ఫ్లాపులు అయ్యాయి. ప్రస్తుతం అల్లు శిరీష్ సరసన ఓ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. ఇది లివిన్ రిలేషన్ షిప్ నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించే చిత్రం కావడంతో అనూకి నటించే స్కోప్ దక్కింది. ఈ సినిమా థియేటర్లలోకి ఎప్పుడు రానుందో ఇంకా అధికారికంగా తెలియాల్సి ఉంది.

## రాధే శ్యామ్ "మ్యూజికల్ ఆఫ్ ఏజ్స్" కి 20 మిలియన్ వ్యూస్!




యంగ్ రెబల్ స్టార్, పాన్ ఇండియా హీరో ప్రభాస్ నటిస్తున్న సరికొత్త చిత్రం రాధే శ్యామ్ విడుదల కి సిద్ధం అవుతోంది. యూ వీ క్రియేషన్స్ పతాకంపై భారీ బడ్జెట్ తో తెరకెక్కించిన ఈ చిత్రం కి రాధా కృష్ణ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు, వీడియోలు, పాటలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ చిత్రం కి నుండి విడుదల అయిన మ్యూజికల్ ఆఫ్ ఏజెస్ కి యూ ట్యూబ్ లో ఇప్పటి వరకూ అన్ని బాషల్లో 20 మిలియన్స్ కి పైగా వ్యూస్ వచ్చాయి. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అందిస్తున్నారు. మార్చ్ 11 వ తేదీన భారీగా విడుదల కానున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్టనర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com